సాక్షి 24|7

తూర్పుగోదావరి

ఆదివారం 20-8-2017




సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.విజయసాయిరెడ్డి. చిత్రంలో జిల్లా పరిశీలకులు ధర్మాన ప్రసాదరావు, జిల్లా అధ్యక్షుడు కన్నబాబు, ఎమ్మెల్సీ సుభాష్‌చంద్రబోస్, విశ్వరూప్, పార్థసారథి, ఎమ్మెల్యేలు గిడ్డి ఈశ్వరి, కంబాల జోగులు, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, పార్టీ నేతలు చలమలశెట్టి సునీల్, ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, పాముల రాజేశ్వరీ దేవి తదితరులు

‘సార్వత్రిక’ విజయానికి
కాకినాడ నాంది కావాలి

- కాకినాడ నగరంలో 30 స్థానాలు గెలవడం ఖాయం
- ఇది నేను చెబుతున్న మాట కాదు వివిధ సర్వేలు స్పష్టం చేసిన నిజం
- అలా అని నిర్లక్ష్యం తగదు... విజయం స్ఫూర్తితో కసితో కృషి చేయాలి
- బీజేపీతో పొత్తు నంద్యాలలోఎందుకు పెట్టుకోలేదు
- టీడీపీ ద్వంద్వ వైఖరిని ఎండగట్టాలి
- నవరత్న పథకాల విశిష్టతలను వివరిస్తూ విస్తృత ప్రచారం చేయాలి
- కార్పొరేషన్ ఎన్నికలపై సమన్వయకర్తలతో సమీక్షలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పిలుపు

రానున్న సార్వత్రిక ఎన్నికల విజయానికి కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల విజయం నాందీ కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణ, తెలుగుదేశం ప్రభుత్వ అవినీతి అరాచకపాలన పార్టీని విజయం వైపు నడిపించగ లవన్నారు. కాకినాడలో బీజేపీతో పొత్తు కొనసా గిస్తూ నంద్యాలలో మాత్రం ఆ పార్టీతో సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్న టీడీపీ వైఖరిని కూడా ఎండగట్టి ప్రజలకు తెలియజెప్పా లన్నారు. పార్టీ శ్రేణులు, సమన్వయకర్తలు మరింత కష్టపడి పనిచేస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉండగలవన్నారు.

వివరాలు - 8,9 లో..



దోమ..దోమా...
కుట్టకే..!

- దోమలభీతితో వణుకుతున్న జిల్లా రాజధాని
- రుతువు ఏదైనా కాకినాడకు తప్పని బెడద
- వ్యాధుల బారిన పడుతున్న నగరవాసులు

‘స్మార్ట్ సిటీ’ అంటే చక్కటి నగరమని అర్థం. దేశంలో ఈ జాబితా కెక్కిన నగరాల్లో కాకినాడ ఒకటి. నగరానికి అంతకు ముందే ‘పింఛను దారుల స్వర్గసీమ’ (పెన్షనర్స్ పారడైజ్) అన్న కితాబుంది. కానీ.. నగరవాసు లు తాము నిత్యం చవి చూస్తున్న చేదు అనుభవాలను తలచుకుని ‘నగర ఖ్యాతి ‘పేరు ఘనం.. తీరు హీనం’ అన్నట్టుంది’ అని నిట్టూరుస్తున్నారు. ‘మన నగరం నిజంగానే అంత ఘనమైందా? మరయితే ఈ అపరిశుభ్రతే మిటి? ఈ దోమల పీడ ఏమిటి?’ అన్న సందేహం వారిని..రక్తం పీల్చడానికి ‘జుయ్’మంటూ చుట్టూ తిరిగే దోమలాగే పీడిస్తోంది. ఏడేళ్లుగా ప్రజాప్రాతిని ధ్యానికి నోచని నగరపాలక సంస్థకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. తర్వాతైనా నగరాన్ని దోమలపీడ నుంచి విముక్తం చేసే పాలన రావాలని నగ రవాసులు ఆకాంక్షిస్తున్నారు. నేడు అంతర్జాతీయ దోమల నివారణ దినోత్స వం.ఈ సందర్భంగా జిల్లా రాజధానిలో దోమల బెడద గురించి కథనం..

సాక్షి ప్రతినిధి, కాకినాడ :

సాధారణంగా రుతు పవనాలొస్తే ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. కానీ, కాకినాడలో వానలు, వరదలతో సంబంధం లేకుండానే నగరవాసులు బెంబెలెత్తిపోతున్నారు. అపరిశుభ్ర పరిస్థితుల మధ్య అల్లాడిపోతున్నారు. మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుండగా ఆ ప్రాంతాలను దోమలు తమ ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. ప్రజలపై దండయాత్ర చేసి

- మిగతా 2లో▸

దోమల ముఠా.. రూ.కోట్లు సఫా

8,9 లో..

మలేరియాతో గిరిజన యువతి మృతి

ఒకే గ్రామంలో మూడు రోజుల వ్యవధిలో రెండో మరణం

రాజవొమ్మంగి (రంపచోడవరం) : రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ కాలనీకు చెందిన నేశం శిరీష (22) అనే గిరిజన యువతి మలేరియా జ్వరం, కామెర్లతో ఏలేశ్వరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించింది. ఆమెకు ఏడాది కిందటే వివాహం జరగ్గా అమ్మగారి ఊరైన అమీనాబాద్ వచ్చి జ్వరం బారిన పడింది. దీంతో కుటుంబీకులు ఆమెను రెండు రోజుల కిందట ఏలేశ్వరం తరలించారు. అక్కడ ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిరీష పరిస్థితి విషమించి చివరికి మరణించింది. రెండు రోజుల కిందట అమీనాబాద్‌కాలనీకే చెందిన రావుల రాంబాబు (40) అనే గిరిజనుడు ఏలేశ్వరం ప్రయివేటు ఆసుపత్రిలో మూడు రోజుల పాటు చికిత్స పొంది, చనిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే. అమీనాబాద్‌కాలనీకు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో గల జడ్డంగి పీహెచ్‌సీకి వెళ్ళకుండా గిరిజనులు వైద్యం కోసం ఏలేశ్వరంలోని ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించడం గమనార్హం.

జడ్డంగి పీహెచ్‌సీలో సరైన వైద్యం అందక, క్షేత్రస్థాయి మలేరియా, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు పనితీరు సంతృప్తికరంగా లేకే ఇక్కడి గిరిజనులు ప్రయివేటు ఆసుపత్రులకు వెళుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది.


మలేరియాతో మరణించిన శిరీష (పాతచిత్రం)

రోగనిర్ధారణలో జాప్యంతో చేటు..

కేవలం జ్వరంతో మూడు రోజుల పాటు బాధపడుతూ గిరిజనులు చనిపోవడానికి అసలు వారికి వచ్చిన రోగం ఏమిటన్నది త్వరగా నిర్ధారణ కాకపోవడమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. డెంగీ వంటి రోగాల బారిన పడి సకాలంలో సరైన వైద్యం లభించకే గిరిజనుల్లో మరణాలు సంభవిస్తున్నాయా అన్న కోణంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సి ఉంది. రోగంతో ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్ళి ఫీజుల రూపేణా వేలకు వేలు చెల్లించలేని స్థితిలో చికిత్సకు నోచుకోక కూడా ఈ విధంగా అర్ధాంతరంగా చనిపోతున్నారా అన్న అంశాన్ని కూడా ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది.

దివ్యాంగుల క్రికెట్‌లో చాంపియన్ విశాఖ

రన్నరప్‌గా తూర్పు గోదావరి



రాజాకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేస్తున్న ఏసీపీ రామ్మోహన్‌రావు

ఉక్కునగరం(గాజువాక): నార్త్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ చాంపియన్‌షిప్‌ను విశాఖపట్నం జట్టు కైవసం చేసుకుంది. రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉక్కు స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల ఫైనల్స్ శనివారం విశాఖ, తూర్పుగోదావరి జట్ల మధ్య జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన విశాఖ జట్టు 15 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసి, భారీ విజయలక్ష్యాన్ని ప్రత్యర్థి ముందుంచింది. శంకర్ 54, ప్రసాద్ 50 పరుగులు చేశారు. ప్రత్యర్థి జట్టుకు చెందిన వసంత కుమార్ రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తూర్పు గోదావరి జట్టు 15 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 121 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది. ఆ జట్టు ఆటగాడు రాజా అత్యధికంగా 51 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సాధించాడు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి సౌత్ ఏసీపీ కె. రామ్మోహన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై విజేతకు ట్రోఫీ బహుకరించారు. కార్యక్రమంలో సీ ప్రధాన కార్యదర్శి కాటం ఎస్.ఎస్. చంద్రరావు, స్పోర్ట్స్ విభాగాధిపతి ఎం.ఎస్.కుమార్, సీఐలు పైడపు నాయుడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

దోమ..దోమా.. కుట్టకే..!

▶ మొదటి పేజీ తరువాయి

ఆసుపత్రుల పాల్జేస్తున్నాయి. నగరాన్ని స్మార్ట్‌సిటీగా ప్రకటించినా పరిస్థితి మారడం లేదు. నగర ప్రజలకు మురుగునీటి కంపు కష్టాలు తప్పడం లేదు. దోమల వృద్ధి ఆగడం లేదు. దీంతో ఎప్పుడే దోమ కుడుతుందో, ఏ జబ్బు వస్తుందోనని వణుకుతున్నారు నగరవాసులు.

150 ఏళ్ల చరిత్ర గల కాకినాడను ప్రస్తుతం దోమల కార్పొరేషన్‌గా చెప్పుకోవల్సిన దుస్థితి ఏర్పడింది. పాలకుల నిర్లక్ష్యం నగర వాసులకు శాపంగా మారింది. రుతువేదైనా డెంగీ, మలేరియా, విషజ్వరాలతో అల్లాడిపోతున్న పరిస్థితి దాపురించింది. దోమల మూలంగా సోకే వ్యాధులతో కొందరు మృత్యువాత పడుతున్న సందర్భాలూ ఉన్నాయి. ఈ దయనీయస్థితికి కార్పొరేషన్‌కు పాలకవర్గం లేకపోవడం ఒక కారణం అయితే, నగరాన్ని పీడించే సమస్యలను పట్టించుకోని ప్రత్యేకాధికారి పాలన మరో కారణం.


రేచర్లపేటలో మరిడమ్మ తల్లి వీధిలో చెత్తకుండీ వద్ద చేరిన పందుల గుంపు,ముక్కులు మూసుకొన్ని వెళ్తున్న స్థానికులు.

అరకొరగానే పిచికారీ..

కాకినాడ విస్తీర్ణం, నగర జనాభా ప్రకారం దోమల నిర్మూలనకు స్ప్రే చేసేందుకు ప్రత్యేకంగా 100 మంది సిబ్బంది, యంత్రాలు ఉండాలి. కానీ ప్రస్తుతం ఈ విధులను 15 మందితోనే సరిపెడుతున్నారు. దోమలు వృద్ధి చెందకుండా లార్వా దశలో చంపేందుకు ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయాల్సి ఉండగా అది అరకొరగానే సాగుతోంది. వాస్తవానికైతే దోమలను నిర్మూలించే బాధ్యత మలేరియా విభాగానిది. ఇప్పుడా విభాగం సిబ్బంది కొరత, కొత్తగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వేసుకునే అవకాశం లేకపోవడంతో ఆ బాధ్యతలను కార్పొరేషన్ చేపడుతోంది. అసలే అరకొర పారిశుద్ధ్య కార్మికులతో నెట్టుకొస్తున్న కార్పొరేషన్..ఇక దోమల నియంత్రణకు ఎలా స్పందిస్తుందో చెప్పనక్కర్లేదు. ఆ పరిస్థితులు లేకుండా, కార్పొరేషన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా పాలకులు పలాయనం చిత్తగిస్తున్నారు. కానీ,రికార్డులలో మాత్రం ఏటా రూ.3కోట్ల వరకు ఖర్చు పెడుతున్నట్టు లెక్కలు చూపిస్తున్నారు. ఇవి ఎక్కడికి వెళ్తున్నాయో అధికారులను నడిపిస్తున్న పెద్దలకే ఎరుక.

హెల్త్ స్కీంలో మోకాలి, తుంటి ఆపరేషన్లు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ విఠల్‌బాబు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం) : చక్రధర్ ఆసుపత్రిలో హెల్త్ స్కీం ద్వారా మోకాలి, తుంటి ఆపరేషన్లు చేస్తున్నట్టు ఆ ఆసుపత్రి వైద్యుడు విఠల్‌బాబు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ఆరోగ్య ఫైనాన్స్ వారితో చక్రధర్ ఆసుపత్రి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రోగికి అయ్యే ఖర్చులో 30 శాతం ముందుగా చెల్లిస్తే తర్వాత సొమ్ము ఆపరేషన్ తర్వాత వాయిదాలలో చెల్లించవచ్చన్నారు. ఈ పథకం ఉభయ గోదావరి జిల్లావాసులకు అందుబాటులో ఉందన్నారు. ఈ సందర్భంగా ఈనెల 30, 31 తేదీల్లో ఉచిత వైద్యసేవలందిస్తామన్నారు. అనంతరం ఆపరేషన్ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. డాక్టర్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడలతో ఉన్నత భవిష్యత్తు

- మంత్రి కొల్లు రవీంద్ర
- ముగిసిన రాష్ట్రస్థాయి షటిల్ టోర్నీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం సిటీ): రాజమహేంద్రవరంలో గత నాలుగురోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారంతో ముగిశాయి. పలు విభాగాల్లో పశ్చిమ గోదావరి క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. ముగింపు కార్యక్రమంలో క్రీడా శాఖా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు ఉన్నత భవిష్యత్తుకు దోహదపడతాయన్నారు. విద్య, ఉద్యోగాల్లో క్రీడాకారుల శాతాన్ని రెండు నుంచి ఆరు కు పెంచుతామన్నారు. రాష్ట్రంలో 3,450 పాఠశాలల్లో క్రీడా మైదానాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అమలాపురం ఎంపీ పండు రవీంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల విజేతలు నేషనల్స్‌కు వెళ్లి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. టోర్నమెంట్‌కు స్పాన్సర్స్‌గా వ్యవహరించిన ఓఎన్‌జీసీ వంటి సంస్థలను ఈ వేడుకకు పిలవకపోవడం బాగాలేదని వ్యాఖ్యానించారు. మేయర్ పంతం రజనీ శేషసాయి మాట్లాడుతూ నగరంలో ఎంతోమంది క్రీడాకారులన్నారని వారందరికీ మెరుగైన సౌకర్యాల కల్పన దిశగా అడుగులేయాలన్నారు.


విజేతలతో మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు

సీఎం హామీలను నిలబెట్టుకోలేదు : గోరంట్ల

పుష్కరాల్లో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని, వాటిపై దృష్టి సారించి జిల్లాలో క్రీడలను ప్రోత్సహించాలని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కోరారు. నగరంలో స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం ఏమాత్రం సరిపోదన్నారు. కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్న హామీనీ మర్చిపోయారన్నారు. వీటిని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చూడాలని మంత్రిని కోరారు. సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్స్ విజేతలు వీరే..

బాలురు సింగిల్స్ అండర్ 13 : ఎ.నిదీస్‌భట్(కర్నూలు జిల్లా)
బాలికల సింగిల్స్ అండర్ 13 : ఎన్.శ్రీనిత్య(కృష్ణాజిల్లా)
బాలురు డబుల్స్ అండర్ 13 : మీర్‌అలీఖాన్‌మహేర్, శివారెడ్డి(కర్నూలు జిల్లా)
బాలికలు డబుల్స్ అండర్ 13 : జీవీ .సింధుప్రియ(పశ్చిమగోదావరి), కార్తికేయని (విశాఖపట్నం)
బాలురు సింగిల్స్ అండర్ 15 : ఆర్.సంజీవరావు(పశ్చిమగోదావరి)
బాలికలు సింగిల్స్ అండర్ 15 : అయేషాసింగ్(విశాఖపట్నం)
బాలురు డబుల్స్ అండర్ 15 : ఆర్.సంజీవరావు(పశ్చిమగోదావరి), ఎస్కే షాజామొద్దీన్(కడప)
బాలికలు డబుల్స్ అండర్ 15 :ఎన్.చిరుహాసిని(పశ్చిమగోదావరి), ఎన్.జాహ్నవి(విజయనగరం జిల్లా)



జాతీయ స్థాయి ఖోఖో టోర్నమెంట్‌కు నరేష్

చింతూరు (రంపచోడవరం) : చింతూరు మండలం మల్లెతోటకు చెందిన ముచ్చిక నరేష్ జాతీయ స్థాయి ఖోఖో టోర్నమెంట్‌కు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. మల్లెతోటకు చెందిన నరేష్ 2016లో తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో డిగ్రీ విద్యను అభ్యసించాడు. ఈ క్రమంలో ఇటీవల అదే రాష్ట్రం వరంగల్‌లో రూరల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 12, 13 తేదీల్లో జరిగిన అండర్–22 ఓపెన్ ఖోఖో టోర్నమెంట్‌లో చర్ల జట్టు తరఫున పాల్గొని ప్రతిభ కనబరిచాడు. అతని ప్రతిభను గుర్తించిన క్రీడాశాఖ అధికారులు నరేష్‌ను తెలంగాణ జట్టు తరఫున ఈ నెల 26 నుంచి 28 వరకు బెంగళూరులో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. నరేష్ తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వైద్యాధికారిపై దాడి



వైద్యుడిపై దాడి ఘటనను డీడీఎంహెచ్‌వో పుల్లయ్యకు వివరిస్తున్న గ్రామస్తులు

- బాధ్యులు ఇద్దరూ వైద్యాధికారులే
- డీడీఎంహెచ్‌ఓకు ఫిర్యాదు చేసినందుకు ఘర్షణ
- పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు

వీఆర్‌పురం (రంపచోడవరం) :

ఇద్దరు వైద్యాధికారులు, మరో వ్యక్తి కలిసి రాత్రి 10 గంటల సమయంలో మరో పీహెచ్‌సీకి వెళ్లి అక్కడ విధుల్లో ఉన్న వైద్యాధికారితో పాటు సిబ్బందిపై దాడి చేసిన సంఘటన రేఖపల్లి పీహెచ్‌సీలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుందరం, సుబ్రహ్మణ్యం వైద్యాధికారులుగా పనిచేస్తున్నారు. అయితే ఆ ఇద్దరి మధ్య విధులు నిర్వర్తించే విషయంలో పలుమార్లు విబేధాలు తలెత్తాయి. కాగా శుక్రవారం చింతూరులో జరిగిన వైద్యాధికారుల సమావేశంలో సుబ్రహ్మణ్యంపై డాక్టర్ సుందరం ఫిర్యాదు చేశాడు. దీంతో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పి.పుల్లయ్య ఇద్దరు వైద్యాధికారులను సమావేశ పరచి ఎలాంటి సమస్య లేకుండా విధులు సక్రమంగా నిర్వర్తించుకోవాలని సర్దిచెప్పారు. అయితే ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న సుబ్రహ్మణ్యం



డాక్టర్ సుందరం

కూనవరం సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జె.భాస్కర్, మరో స్థానిక యువకుడి సహాయంతో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో రేఖపల్లి పీహెచ్‌సీకి వెళ్లి అక్కడ విధుల్లో ఉన్న డాక్టర్ సుందరంపై అసభ్యకర పదజాలంతో దూషిస్తూ కర్రలతో దాడి చేశారు. అలాగే వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఏసుబాబు దాడి చేస్తున్న వారిని అడ్డుకోబోవడంతో అతనిని కులం పేరుతో దూషించి అతనిపై కూడా దాడిచేశారు. ఈ దాడిలో రేఖపల్లి వైద్యాధికారి సుందరం గాయపడ్డారు. ఇది గమనించి చుట్టు ప్రక్కలవారు అక్కడికి చేరుకోవడంతో దాడి చేసినవారు పారిపోయారు. అనంతరం గాయపడిన వైద్యాధికారి సుందరం ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విధుల నుంచి ఇద్దరు వైద్యాధికారుల తొలగింపు

ఈ ఘటనపై శనివారం రేఖపల్లి పీహెచ్‌సీలో చింతూరు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పి.పుల్లయ్య విచారణ చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించి ఆ సమయంలో అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది, ఇతర వైద్యాధికారులను విచారించారు. అలాగే చుట్టుపక్కల వారిని కూడా ఆరా తీశారు. ప్రాథమిక విచారణ అనంతరం దాడి జరిగిన విషయం వాస్తవమేనని నిర్ధారణ అయ్యింది. రేఖపల్లి వైద్యాధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం అతనికి సహకరించిన కూనవరం సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జె.భాస్కర్‌లను చింతూరు ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు విధుల నుంచి తొలగిస్తున్నట్టు పుల్లయ్య తెలిపారు.

క్రైమ్ రేటు తగ్గించేందుకు కృషి చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ విశాల్ గున్ని

కాకినాడ రూరల్ : జిల్లాలో రోడ్డుప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ విశాల్ గున్ని అన్నారు. శనివారం సర్పవరం జంక్షన్ వద్ద ఉన్న పోలీసు గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన క్రైమ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా ఏడీబీ రోడ్లలో నిఘా పెంచాలన్నారు. ఎక్కువగా ఏఏ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఉందో అటువంటి ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసులు ప్రజా సమస్యలను తెలుసుకుని దానికి అనుగుణంగా ప్రవర్తించాలని, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సామరస్య పూర్వకంగా మాట్లాడాలన్నారు. ఎవరైనా దురుసుగా ప్రవర్తించినట్లు ఫిర్యాదులు వస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాసేవా కార్యక్రమాల్లో పోలీసులు భాగస్వాములు కావాలని ఎస్పీ సూచించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు భంగం కలుగకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. అసాంఘిక చర్యలు గమనిస్తే చర్యలు చేపట్టాలని సూచించారు. ఏఎస్పీ దామోదర్, ఓఎస్‌డీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాకు ఆంధ్రకేసరి కాంస్య విగ్రహం

- కొత్తపేటలో శిల్పి రాజ్‌కుమార్ రూపకల్పన
- 23 న జయంతి సందర్భంగా ఆవిష్కరణ



ప్రకాశం పంతులు కాంస్యవిగ్రహం

కొత్తపేట : మద్రాసు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కర్నూల్ రాజధానిగా ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని తూర్పు గోదావరి జిల్లా కొత్తపేటలో ప్రముఖ శిల్పి డి.రాజ్‌కుమార్‌వుడయార్ రూపొందించారు. ప్రకాశం స్వగ్రామమైన ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెంలో ఈ నెల 23న ఆయన జయంతి సందర్భంగా నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్ మేరకు ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ పర్యవేక్షణలో తయారుచేశారు. 800 కిలోల కంచుతో 8 అడుగుల ఎత్తులో విగ్రహాన్ని రూపొందించినట్టు శిల్పి తెలిపారు. ప్రకాశం జయంతిని పురస్కరించుకుని సీఎం చంద్రబాబునాయుడు విగ్రహం ఆవిష్కరిస్తారని శనివారం విలేకరులతో వుడయార్ తెలిపారు. శనివారం ఆ విగ్రహాన్ని వినోదరాయునిపాలేనికి తరలించినట్టు ఆయన తెలిపారు.

కోడలిపై కత్తితో మామ దాడి, ఆత్మహత్యాయత్నం

- కోడలి చేతిపై, కాళ్లపై కత్తిగాయాలు
- ఇరువురి పరిస్థితి విషమం



ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న వెంకన్న



జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న దుర్గ

నడకుదురు(కరప)/కాకినాడ క్రైం : కోడలి ప్రవర్తనపై అనుమానంతో మామ కత్తితో దాడిచేసి, ఒకచెయ్యి, రెండు కాళ్లను విచక్షణా రహితంగా నరికివేసి, ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన ఘటన కరప మండలం నడకుదురులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అమలాపురానికి చెందిన ముసుకోటి దుర్గ భర్త, పిల్లలు, మావయ్యలతో కల్సి నడకుదురులో కాపురం ఉంటున్నారు. దుర్గ భర్త అదే గ్రామంలోని ఒక రెస్టారెంట్‌లో పనిచేస్తుంటాడు. ఈ నేపథ్యంలో కోడలు దుర్గ ప్రవర్తనపై మామ వెంకన్నకు అనుమానం రావడంతో తరచు గొడవపడుతుండేవారు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో కరెంట్‌పోగా కోడలు కనబడలేదని వెంకన్న గొడవచేశాడు. శనివారం ఉదయం భర్త పనిలోకి, పిల్లలు స్కూలుకు వెళ్లిపోగా దుర్గ ఇంటిలో టీవీ చూస్తూ కూర్చుంది. వెంకన్న ఇదేఅదునుగా భావించి కొబ్బరి బొండాలు నరికే కత్తి తీసుకుని కోడలిపై దాడిచేశాడు. చేతిపైన, రెండు కాళ్లపై ఇష్టానుసారంగా నరికివేశాడు. తర్వాత బయటకు వచ్చిన వెంకన్న అదేకత్తితో మెడ కోసుకున్నాడు. ఈ దాడిలో దుర్గ కుడిచెయ్యి తెగిపోయింది. రెండు కాళ్లపైన తీవ్రంగా కత్తి గాయాలయ్యాయి. తీవ్ర ఆర్తనాదాలు చేస్తున్న కోడలు, మామని అంబులెన్స్‌లో చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. బాధితురాలిని కాకినాడ రూరల్ సీఐ పవన్‌కిషోర్, కరప ఎస్సై జానకీరామ్ పరామర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.

అనుమానాస్పదంగా యువకుడి మృతి



మృతుడు గంగాధర్

కాకినాడ రూరల్ : కాకినాడ కన్నయ్యకాపునగర్‌లోని ఖాళీ స్థలాల్లోని ముళ్లపొదల్లో ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెంది ఉండడాన్ని శనివారం స్థానికులు కనుగొన్నారు. విషయాన్ని సర్పవరం పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు గొడారిగుంట రాజ్యలక్ష్మినగర్ ఎస్సీపేటకు చెందిన శీకోటి గంగాధర్ (25)గా గుర్తించారు. మృతదేహంపై గాయాలు ఉండడం, నోటి నుంచి రక్తం కారడంతో స్థానికులు ఇది హత్యేనని పోలీసులకు వివరించారు. గంగాధర్ మృతితో బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గంగాధర్ తండ్రి శీకోటి చిననాగరాజు సర్పవరం పోలీసులకు తన కుమారుడిది ముమ్మాటికి హత్యేనని దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తన కుమారుడ్ని చంపిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు చేశారు. తన కుమారుడు కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడని, ఈ మధ్యనే పెళ్లి సంబంధం కూడా కుదిరిందన్నారు. శుక్రవారం రాత్రి భోజనం చేసి 8 గంటల సమయంలో బయటకు వెళ్లి వస్తానని వెళ్లి ఉదయానికి కన్నయ్యకాపునగర్ సమీపంలోని ముళ్లపొదల్లో శవమై కనిపించాడని తండ్రి చిననాగరాజు విలపిస్తున్నాడు. నాగరాజు ఫిర్యాదు మేరకు సర్పవరం సీఐ చైతన్యకృష్ణ పర్యవేక్షణలో ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదుచేసి మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు.

ధ్వంసమైన ఫైళ్ల వివరాలేవీ..

- విచారణకు ప్రతిపక్ష నేతల డిమాండ్
- స్పందించని అధికారులు, నేతలు



అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న గుడా చైర్మన్ గన్ని కృష్ణ

తాడితోట, (రాజమహేంద్రవరం) : రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్, పరిపాలనా విభాగంలో జరిగిన అగ్నిప్రమాదంలో దగ్ధమైన కీలకమైన ఫైళ్ల వివరాలు చెప్పేందుకు అధికారులు విముఖత చూపుతున్నారు. హార్డ్‌డిస్క్‌లలో రికార్డులు భద్రంగా ఉన్నాయంటున్నా, కొన్ని కీలక ఫైళ్లు మాయమైనట్టు సిబ్బంది అంగీకరిస్తున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన తీరు పలు అనుమానాలకు తావిస్తుండడంతో మున్సిపల్ ఉన్నత స్థాయి అధికారులు విచారణకు ఆదేశించాలా వద్దా అనే సందిగ్ధత నెలకొంది. వైఎస్సార్ సీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలా రెడ్డి, విప్ ఈతకోటి బాపన సుధారాణి, కార్పొరేటర్లు మజ్జి నూకరత్నం తదితరులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పలు అనుమానాలు వ్యక్తం చేసి విచారణకు డిమాండ్ చేయడంతో అధికారులు ఆలోచనలో పడ్డారు. కాగా నిజాయతీ నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడడంతో విచారణకు సిద్ధపడుతున్నారు.

రికార్డుల గుర్తింపునకు యత్నాలు

అగ్నిప్రమాదంలో ఏఏ రికార్డులు కాలిపోయాయి అనేవి గుర్తించేందుకు అధికారులు ముల్లగుల్లాలు పడుతున్నారు. కాలిపోని రికార్డులను కౌన్సిల్ హాల్ లో భద్రపరిచారు.

సంఘటనా స్థలాన్ని సందర్శించిన గుడా చైర్మన్ గన్ని :

నగర పాలక సంస్థలో పురాతన భవనాన్ని గుడా చైర్మన్ గన్ని కృష్ణ శనివారం సందర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగితెలుసుకున్నారు. ఈ భవనాన్ని పురావస్తు శాఖకు అప్పగిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. ఈ భవనానికి మరమ్మతులు చేపట్టి స్మారక కట్టడంగా పరిరక్షించాలని కోరారు.

ఏడీబీ రోడ్డులో లారీ బోల్తా : డ్రైవర్ మృతి



డ్రైవర్ మృతదేహం

పెద్దాపురం : స్థానిక కాకినాడ–రాజమండ్రి ఏడీబీ రోడ్డులో శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి రోడ్డు జారి లారీ బోల్తా పడిన సంఘటనలో డ్రైవర్ మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం సామర్లకోట నుంచి పెద్దాపురం వైపు వస్తున్న లారీ వర్షానికి అదుపు తప్పి జారడంతో బోల్తా పడి పక్కన ఉన్న తుప్పలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నల్గొండ జిల్లా కొత్తగూడెం నారాయణపూర్‌కు చెందిన డోనూరు కిరణ్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యం

మేషం: పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

వృషభం: రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



మిథునం: ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

కర్కాటకం: ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

సింహం: ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

కన్య: అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

తుల: చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

వృశ్చికం: కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

ధనుస్సు: కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

మకరం: రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.


కుంభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

మీనం: దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సైన్స్ కాంగ్రెస్‌తో విద్యార్థుల్లో మేధో వికాసం

- 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఏర్పాట్లు
- 2017 సంవత్సరానికి నామినేషన్ల పర్వం ప్రారంభం
- సెప్టెంబర్‌లో జిల్లా , నవంబర్‌లో రాష్ట్రస్థాయి పోటీలు



ఆన్‌లైన్ వెబ్ పేజీ

బిక్కవోలు :

విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నతమైన ఆలోచనలతో విజయాలు సాధించవచ్చనే లక్ష్యంతో నేషన్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ నిర్వహిస్తున్నారు. దేశంలో శాస్త్ర పురోగతికి, విస్తృతికి కృషి చేయడం ప్రధాన ఉద్దేశంగా ఏటా దేశంలోని ఏదో ఒక ప్రాంతంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శనను ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది జాతీయ స్థాయిలో 25వ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రదర్శన డిసెంబర్ 27 నుంచి 31వ తేదీ వరకూ గుజరాత్ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రదర్శనలో తమ ప్రాజెక్ట్‌లు ప్రదర్శించాలనుకునే విద్యార్థులు ముందుగా ఆన్‌లైన్‌లో నామినేషన్లు సమర్పించాలి. ఆ వివరాలు తెలుసుకుందాం.

సెప్టెంబర్‌లో జిల్లాస్థాయి ప్రదర్శన

25వ జాతీయ స్థాయి ప్రదర్శనలో పాల్గొనాలనుకునే విద్యార్థులు తమ ప్రాజెక్ట్‌లను సెప్టెంబర్‌లో జరిగే జిల్లా స్థాయి, నవంబర్‌లో జరిగే రాష్ట్రస్థాయి ప్రదర్శనల్లో పాల్గొనాలి. అంతేగాకుండా ఈ రెండుచోట్లా ఉత్తమ ప్రాజెక్ట్‌లుగా ఎంపిక కావాలి. విద్యార్థులను ఈ పోటీల్లో పాల్గొనేలా చేసేందుకు ప్రతి సైన్స్ ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు కృషి చేయాలని విద్యాశాఖ అధికారులు ఆదేశిస్తున్నారు. పోటీలకు విద్యార్థులను ప్రోత్సహిస్తే విద్యార్థుల్లో మేథోవికాసం పెరగుతుంది. ఇటు ఉపాధ్యాయులకు బదిలీల్లో అదనపు పాయింట్లను విద్యాశాఖ కేటాయిస్తుంది.

ప్రాజెక్ట్ రూపకల్పనలో అంశాలు ఇలా

ప్రధానాంశం: సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్స్ ఫర్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్

ఉప అంశాలు

- సహజ వనరుల నిర్వహణ
- ఆహారం, వ్యవసాయం
- శక్తి వనరులు
- ఆరోగ్యం, పరిశుభ్రత, పోషణ
- జీవనశైలులు, జీవనపాదులు
- విపత్తుల నిర్వహణ
- సంప్రదాయక విజ్ఞాన వ్యవస్థలు

అర్హతలు

- పాఠశాల పరిధిలోని 10 నుంచి 17 ఏళ్ల వయస్సు గల పిల్లలు (బడిలో బడి బయటి) అందరూ అర్హులే.
- 10 నుంచి14 ఏళ్లలోపు పిల్లలు జూనియర్లుగా. 14 నుంచి 17 ఏళ్ల పిల్లల సీనియర్లుగా విభజించాలి.
- ప్రతి గ్రూపులో 3 నుంచి ఐదుగురు పిల్లలు ఉండాలి. వారిలో ఒకరు లీడర్‌గా ఉండాలి.
- జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రదర్శనలో గ్రూప్ లీడర్ మాత్రమే పాల్గొనాలి
- ప్రాజెక్ట్ ప్రదర్శనకు 8 నిమిషాల సమయం ఉంటుంది.

ఆన్‌లైన్‌లో నామినేషన్ల రిజిస్ట్రేషన్ ఇలా..

- తయారు చేసిన ప్రాజెక్ట్ వివరాలు గైడ్ టీచర్ సమాచారం ముందుగా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్‌సీఎస్‌సీ.ఐఎన్ అనే వెబ్‌సైట్‌లో పొందుపరిచి నామినేషన్స్ సమర్పించాలి.
- న్యూగ్రూప్ రిజిస్ట్రేషన్ వద్ద క్లిక్ చేసి...గ్రూపు వివరాలు, ప్రాజెక్ట్ టైటిల్, భాష, స్కూల్, ఈమెయిల్, ఫోన్ నంబర్ తదితర వివరాలు నమోదు చేయాలి. పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవాలి.

నేడు హేతువాద సంఘం రాష్ట్ర మహాసభలు

రాజమహేంద్రవరం కల్చరల్ : హేతువాద సంఘం రాష్ట్ర మహాసభలు స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి జరుగుతాయని జిల్లా హేతువాద సంఘం అధ్యక్షుడు డాక్టర్ చైతన్యశేఖర్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'బాబాలు–మూఢ విశ్వాసాలు– సమాజం', విశ్వంలో మనిషి స్థానం –ప్రస్తానం', 'జీవం–ఖగోళ అన్వేషణ', 'హేతువాదం–ఆవశ్యకత', 'లౌకికతత్వం–మనువాదం', తదితర అంశాలపై ప్రముఖ హేతువాదులు ప్రసంగిస్తారని ఆయన పేర్కొన్నారు.

జెట్ ఎయిర్ వేస్ 45 నిముషాల ఆలస్యం

మధురపూడి : హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం ఎయిర్ పోర్టుకు శనివారం ఉదయం 11–15 గంటలకు రావలసిన జెట్ ఎయిర్ వేస్ విమానం 45 నిముషాల ఆలస్యంగా 12 గంటలకు చేరింది. వాతావరణం అనుకూలించకపోవడంతో హైదరాబాద్ నుంచి ఆలస్యంగా బయలుదేరినట్టు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	9,000 – 9,400
కొత్త కొబ్బరి (రెండో రకం)	8,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	10,000
గటగట (వెయ్యి)	6,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9,000
గటగట (వెయ్యి)	5,500
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	7,800 – 8,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	8,000 – 8,300
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,180
ఒక కిలో	160

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం

గదుల వివరాలు:

ఉచిత గదులు –ఖాళీ లేవు, రూ.50 గదులు –ఖాళీ లేవు, రూ.100 గదులు – ఖాళీ లేవు, రూ.500 గదులు –ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు, వసంతోత్సవం – ఖాళీ లేవు, ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్


వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20	కౌంట్	570	43–47 ॥	280
25	॥	470	50 ॥	260
30	॥	380	51–60 ॥	240
32	॥	460	63–70 ॥	230
40	॥	320	73–80 ॥	220
42	॥	390	83–90 ॥	200

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	450
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	100	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	430
చక్కెరకేళీ (ఎరుపు)	300	600

అన్నవరం సమాచారం



అన్నవరం :సత్యదేవుని ఆలయానికి ఆదివారం విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అరగంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 30, ఇతర సత్రాలలో 50 గదులు ఖాళీగా ఉన్నాయి. స్వామివారిని శనివారం 25 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 2,439 జరిగాయి. 14 మంది భక్తులు సత్యదేవుని నిత్యకల్యాణం టిక్కెట్లు కొనుగోలు చేసి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ. 35,000 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.20 లక్షల ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నంబర్ : 08868–239999
రిసప్షన్ ఫోన్ నెంబర్ : 08868–238163

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	జ్యూక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	భవిత
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
రా.07.30	స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి



మూవీస్ నౌ
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్



స్టార్ మూవీస్
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



మా మూవీస్
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



జీ సినిమా
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 29.8° / కనిష్టం : 24.6°

నేడు : తేలికపాటి గాలులతో ఓ మోస్తరు వాన కురవొచ్చు. ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమౌతుంది. గరిష్టం : 31 డి. కనిష్టం: 25 డి.

రేపు : ఒకటి, రెండు దఫాలు వాన పడొచ్చు. ఆకాశం మేఘావృత మౌతుంది. రోజంతా వాతావరణం సౌకర్యంగా ఉంటుంది. గరిష్టం : 31 డి. కనిష్టం : 25 డి.

మంగళవారం : పలుసార్లు వాన పడొచ్చు. ఆకాశం మేఘావృమౌతుంది. రోజంతా వాతావరణం హాయిగా ఉంటుంది. గరిష్టం : 30 డి. కనిష్టం : 24 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.


విచారణ కౌంటర్ 0883, 2487009

స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, కంబాలచెరువు - గంగాధర్ : 80999 95559, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745





క్రీడల్లో రాణిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

విద్యాకుసుమాలు..

క్రీడారత్నాలు

- జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ
- చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న వైనం

కంబాలచెరువు : రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడల్లో ప్రతిభ కనపరుస్తోంది. విద్యార్థులను ఆయా పోటీల్లో తీర్చిదిద్దుతూ ముందుకు సాగుతోంది. చెస్, క్రికెట్, బ్యాడ్మింటన్, క్యారమ్, హాకీ, రన్నింగ్, కోకో, తైక్వాండో తదితర వాటిలో విద్యార్థులు పతకాలు సాధిస్తున్నారు. ఈ కళాశాలలో జూనియర్, సీనియర్ విభాగాల్లో సైన్స్, ఆర్ట్స్, ఒకేషనల్ గ్రూపుల్లో విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పటి వరకు 15 బంగారు పతకాలతో పాటు ఎన్నో ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. కళాశాలలో ఆటస్థలం ఉండడంతో ప్రిన్సిపాల్ కొత్తపల్లి వీర్రాజు క్రీడలకు మంచి ప్రాధాన్యమిస్తున్నారు. ఇటీవల 21 సెంచరీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన క్రీడల్లోను కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించారు. కాలేజ్ గేమ్స్‌లోను, అంతర్ జిల్లాల క్రీడల్లోను తమదైన శైలిలో రాణిస్తున్నారు.

తైక్వాండోలో రాణిస్తా



ఇప్పటివరకు చాలా గేమ్స్‌లో పాల్గొన్నాను. హరిద్వార్‌లో జరిగిన నేషనల్స్ అసోసియేషన్ గేమ్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించాను. పాండిచ్చేరి నేషనల్స్ అసోసియేషన్ గేమ్స్‌లో గోల్డ్‌మెడల్, కాలేజ్ గేమ్స్ రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్, మచిలీపట్నం అసోసియేషన్ గేమ్స్ అండర్ – 17లో గోల్డ్ మెడల్, పైకా గేమ్స్ స్టేట్ మీట్‌లో సిల్వర్ మెడల్ సాధించాను. రాష్ట్రానికి పేరుకు తీసుకుస్తూ దేశం తరపున ఆడాలనే ధ్యేయంతో ఉన్నాను.

– బి.కొపిలకుమారి, సీనియర్ ఎంపీసీ

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధిస్తా



చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం. స్పోర్ట్ కోటాలో ఉద్యోగం సాధిస్తాం. ఇప్పటివరకు సెంటర్‌జోన్‌లో కోకో విన్నర్, అథ్లెటిక్స్ రిలే మూడో బహుమతి, రన్నింగ్‌లో మూడో బహుమతి, చిత్తూరులో జరిగిన అండర్ 17లో హాకీలో పాల్గొన్నాను. కళాశాలలో మరిన్ని సదుపాయాలు కలిగిస్తే మరింత రాణించవచ్చు. క్రీడల్లో మాకు మంచి ప్రోత్సాహమిస్తున్నారు.

– జీవీ.సురేంద్రకుమార్, సీనియర్ సీఈసీ

నేషనల్స్‌కు పంపే దిశగా..



కళాశాలలో మొత్తం 2 వేల మందికి పైగా విద్యార్థులు ఆయా గ్రూపులో చదువుతున్నారు. వీరిలో క్రీడలపై ఆసక్తి ఉన్నవారిని గమనించి శిక్షణ ఇస్తున్నాం. కళాశాల తరపున నేషనల్స్‌కు పంపాలనే ధ్యేయంతో ఉన్నాం.

– ఎం.రవికుమార్, ఇన్‌చార్జి పీడీ

మన సంస్కృతి హిమాలయాలకన్నా ఉన్నతమైనది

రాజమహేంద్రవరం కల్చరల్ : భారతీయ సంస్కృతి హిమాలయాలకన్నా ఉన్నతమైనదని, కామధేనువు, కల్పవృక్షం వంటిదని ప్రాచార్య శలాక రఘునాథ శర్మ అన్నారు. సాంస్కృతిక సంస్థ తెలుగురథ, శ్రీఉపాసన ఆధ్యాత్మిక మాసపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో రామకృష్ణమఠంలో శలాక రఘునాథ శర్మ దంపతులను శనివారం 'శ్రీఉపాసన –సప్తశ్రీ' పురస్కారంతో నిర్వాహకులు సత్కరించారు. ఈ సందర్భంగా శలాక మాట్లాడుతూ 'మమ' అన్న రెండు అక్షరాలు బంధాన్ని, 'న మమ' నాది కాదు అన్న మూడు అక్షరాల మోక్షాన్ని సూచిస్తాయన్నారు. అందరూ మంగళకరమైనవాటినే చూడాలని మన ధర్మం కోరుతుందని ఆయన వివరించారు. శ్రీఉపాసన వినాయకచవితి ప్రత్యేక సంచికను రామకృష్ణమఠం అధ్యక్షుడు స్వామి కపాలీశానంద ఆవిష్కరించారు. తెలుగురథం అధ్యక్షుడు కొంపెల్ల శర్మ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు భాష, సంస్కృతి, సాహిత్యం, కళలు, జానపదం, ఆధ్యాత్మికం, తదితర అంశాలపై సుమారు 200 కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆదా యపు పన్నుశాఖ అధికారి ఓలేటి రామావతారం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ గౌరీశంకర్, శ్రీఉపాసన సంపాదకుడు యోగీష్ తదితరులు ప్రసంగించారు. ఏపీపీఎం మోడల్ హైస్కూలు విద్యార్థులకు వివిధ అంశాలపై తెలుగరథం నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసారు. పాఠశాల ఉపాధ్యాయులు జీవీఆర్ఎస్ శత్రుఘ్నుడు, భద్రకాళి తదితరులు పాల్గొన్నారు.



శలాక దంపతులను సత్కరిస్తున్న ప్రముఖులు

ఆటోలకు నలువైపులా వివరాలు ఉండాలి

రాజమహేంద్రవరం క్రైం : ఆటోడ్రైవర్ల వివరాలను ఆటోలకు నలువైపులా ప్రయాణికులకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ప్రకటనలో తెలిపారు. ఆటోడ్రైవర్ల ముసుగులో కొందరు రాత్రి సమయాల్లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు, నేరపూరితమైన పనులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు గమనించే విధంగా ఆటోలకు స్టిక్కరింగ్ చేయించాలన్నారు.

రేపటి నుంచి బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళా

కంబాలచెరువు (రాజమహేంద్రవరంసిటీ) : బీఎస్ఎన్ఎల్ ఉచిత సిమ్ మేళా సోమవారం నుంచి ప్రారంభం అవుతుందని ఆ సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ చల్లా శివభాస్కర్ శనివారం తెలిపారు. ఈ మేళా 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ జిల్లాలోని అన్ని సబ్‌డివిజనల్ ఇంజినీర్స్ పరిధిలోని ముఖ్య ప్రాంతాల్లో జరుగుతుందన్నారు. మేళాలో ఉచిత సిమ్‌తో పాటు ల్యాండ్‌లైన్ కనెక్షన్లు, బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు ఇస్తారని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నంద్యాలలో షర్మిలా రెడ్డి ప్రచారం

దానవాయిపేట : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, జిల్లా అధికార ప్రతినిధి మేడపాటి షర్మిలా రెడ్డి శనివారం నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం చేశారు. నంద్యాల వైఎస్సార్ సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి కోడలు శిల్పా నాగినిరెడ్డితో కలసి 26, 28వ డివిజన్లలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నవరత్నాలు పథకాలను ప్రజలకు వివరించారు.



నంద్యాలలో ప్రచారం చేస్తున్న షర్మిలారెడ్డి

దాతల ప్రోత్సాహంతో ఉత్సాహం

కంబాలచెరువు : సమాజ భాగస్వామ్యం, దాతల ప్రోత్సాహం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉత్సాహాన్ని ఇస్తుందని అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్‌కుమార్ అన్నారు. స్థానిక ఓల్డ్‌టౌన్ నగరపాలక సంస్థ పాఠశాలలో శనివారం వార్షిక తనిఖీ చేపట్టారు. స్కూల్లోని రికార్డులను ఆయన పరిశీలించారు. అలాగే సోమవారం నుంచి దూరదృశ్య సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. స్కూలులో సగం మంది సోమవారం, మిగిలిన వారు మంగళవారం, ప్రాథమికోన్నతస్థాయి ఉపాధ్యాయులు 23వ తేదీన వీటికి హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీ శ్రీనివాస్, యువీవీఎస్ఎస్.రాజు, పీవీ.లక్ష్మీ, ఎ.ప్రభాదేవి పాల్గొన్నారు.

'ప్రియదర్శిని' విద్యార్థులకు క్రికెట్ కిట్ల పంపిణీ



విద్యార్థులతో అసోసియేషన్ సభ్యులు

కంబాలచెరువు : తూర్పు గోదావరి జిల్లా బధిరుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజా థియేటర్ సమీపంలోని ప్రియదర్శిని చెవిటి, మూగ ఆశ్రమ పాఠశాల బధిర విద్యార్థులకు క్రికెట్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. 71వ స్వాత్రంత్ర దినోత్సవం సందర్భంగా చెవిటి, మూగ పిల్లలందరికీ తమ అసోసియేషన్ తరపున పలు సౌకర్యాలు కల్పిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.త్రిమూర్తులు, ఉపాధ్యక్షుడు బి.సురేష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులను ప్రియదర్శిని పాఠశాల కరస్పాండెంట్ కాకి స్వప్న అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఇ.విశ్వనాథం, జనరల్ సెక్రటరీ పి.శశికుమార్, కె.గణేష్, జి.గనిలక్ష్మి, పి.అన్మిష, పి.ఆనంద్‌సాయికుమార్, ఎం.దేవేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి విగ్రహానికి నివాళి



టంగుటూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

రాజమహేంద్రవరం కల్చరల్ : నగరంలోని స్వాతంత్ర్య సమరయోధుల పార్కును వైఎస్సార్ సీపీకి చెందిన బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి శనివారం సందర్శించారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా రాజమహేంద్రవరం నుంచి 12 మంది మహిళలు స్వాతంత్ర్య ఉద్యమంలో జైలుశిక్ష అనుభవించారన్నారు. కార్యక్రమంలో సమాఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి మాదిరాజు శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కె.ప్రభాకరం, రాష్ట్రయువజన విభాగం ఉపాధ్యక్షుడు భమిడిపల్లి బాబు, సమాఖ్య నగర కార్యదర్శి భువనగిరి వెంకట రమణ పాల్గొన్నారు.

దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

దానవాయిపేట : దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ అన్నారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగ్రకుల పార్టీలు దళితులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ అన్యాయాన్ని అరికట్టేందుకు రాష్ట్రంలోని 13 జిల్లాలో పార్టీని విస్తరింప చేసి అన్ని నియోజకవర్గాలో పోటీ చేస్తామన్నారు. మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి అన్ని జిల్లాలో రథయాత్ర చేపడుతున్నామన్నారు. త్వరలో రాజమహేంద్రవరంలో సభ నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు అవిడి సునీత పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో...



సామర్థ్యాల పెంపుపై అవగాహన కల్పిస్తున్న సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు వేణుగోపాల్

సామర్థ్యాల మెరుగుతో విజయం సొంతం

అంతర్జాతీయ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు వేణుగోపాల్

దివిలి(పెద్దాపురం): ప్రతి వ్యక్తి తనలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను మెరుగుపరచడం ద్వారా విజయాలు సొంతమవుతాయని అంతర్జాతీయ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు లక్ష్మీపురం వేణుగోపాల్ అన్నారు. దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులను చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పి.ఎస్.ఎస్.శర్మలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యా సంస్థ పనితీరు బాగుండాలంటే ఆ సంస్థలో పని చేసే ప్రతి ఉద్యోగి ప్రతిభావంతుడై ఉండాలన్నారు. సిబ్బంది వ్యక్తిగత సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ.. విజయపథంలో పయనించాలన్నారు. చైర్మన్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శర్మలు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులను విద్యార్థులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో సందీప్, ఈవో జెన్నిబాబు, ఏసీవో పెద్దకాపు, వీరేంద్ర, హెచ్‌వోడీలు దయాకర్, సర్వ రామేశ్వరుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

పని ఒకటే.. వేతనం వేరు.!



నినాదాలు చేస్తున్న రామచంద్రాపురం డివిజన్ జీడీఎస్ సిబ్బంది



మూతపడ్డ తపాలా కార్యాలయం

- పట్టణ ఉద్యోగికి ఒకలా.. గ్రామీణ ఉద్యోగికి ఇంకోలా..
- పనికి తగ్గ వేతనం అందుకోని జీడీఎస్‌లు
- నాల్గో రోజుకు చేరిన సమ్మె.. మూతపడిన 3 వేల శాఖలు

రాయవరం(మండపేట):

పేరుకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు. పనికి తగ్గ వేతనం దక్కక ఏళ్ల తరబడి దుర్భర జీవనం సాగిస్తున్నారు. సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు సూచిస్తున్నా.. గ్రామీణ తపాలా ఉద్యోగుల విషయంలో మాత్రం అమలు కావడం లేదు. వేతనాల చెల్లింపులో వీరంతా వివక్షకు గురవుతున్నారు. సగటున తమకు రోజు కూలి రూ.250 మించి దక్కడం లేదన్నది ఉద్యోగుల వాదన. ఈ నేపథ్యంలో తమ సమస్యల పరిష్కారానికి వీరంతా సమ్మె బాట పట్టారు. శనివారానికి వీరి సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా మూడు వేల తపాల శాఖలు మూతపడడంతో గ్రామాల్లో తపాలా సేవలు నిలిచిపోయాయి.

ఏ ప్రభుత్వ శాఖలోనూ లేని విధంగా తపాలా శాఖలో రెండు వ్యవస్థలు నడుస్తున్నాయి. పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఒకే రకమైన పని చేస్తున్నా.. సిబ్బందిని రెండు రకాలుగా విభజించి వేతనాలు చెల్లిస్తున్నారు. తపాలా శాఖకు గ్రామీణ కార్యాలయాల నుంచి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరుతున్నా.. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని గ్రామీణ తపాలా ఉద్యోగులు (జీడీఎస్) ఆవేదన చెందుతున్నారు. దేశ వ్యాప్తంగా డిపార్ట్‌మెంట్ సిబ్బంది కంటే వీరే అధికంగా ఉన్నారు. వీరంతా గ్రామాల్లో బ్రాంచి పోస్టు కార్యాలయాల్లో ఉత్తరాల బట్వాడా, బ్యాగుల తరలింపు, సుకన్య సమృద్ధి యోజన, నెలవారీ పొదుపు డిపాజిట్ల సేకరణ, గ్రామీణ తపాల జీవిత బీమా సేకరణ, ఉపాధి కూలీల వేతనాల చెల్లింపు తదితర విధులు నిర్వర్తిస్తున్నారు. ఏడో వేతన సంఘం సిఫార్సులతో పట్టణ ఉద్యోగుల జీతాలు పెరిగినా.. ఓ జీడీఎస్ ఉద్యోగికి నెలకు అన్ని అలవెన్సులు కలుపుకుని రూ.6 వేల నుంచి రూ.10 వేల లోపే అందుతోంది. ప్రస్తుత రోజుల్లో కూలి పనులకు వెళితే రోజుకు రూ.500 వరకు వస్తుండగా.. తమకు సగటున రూ.250కి మించి రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. భవిష్యత్‌లో మంచి రోజుల వస్తాయనే ఆశతో పనిచేస్తున్నామని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

డిమాండ్లు ఇవే..

- కమలేష్ చంద్ర కమిటీ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ రిపోర్టు తక్షణమే అమలు చేయాలి.
- జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి ఉద్యోగాన్ని క్రమబద్ధీకరించాలి.
- కోర్టు తీర్పుల ప్రకారం పింఛన్ మంజూరు చేయాలి.
- టార్గెట్ల పేరుతో సిబ్బందిపై వేధింపులు ఆపాలి.
- కారుణ్య నియామకాలు చేపట్టాలి.
- సీనియారిటీ ప్రాతిపదికన పదోన్నతులు కల్పించాలి.

వేతనంలో వ్యత్యాసం



ఒకే సంస్థలో రెండు వ్యవస్థలు నడుస్తున్నాయి. డిపార్టుమెంట్ ఉద్యోగులతో సమానంగా మేము పని చేస్తున్నాం. కానీ వేతనంలో వ్యత్యాసం చూపడం దారుణం. ఎందుకీ వివక్ష. ప్రభుత్వం తక్షణమే మాకు న్యాయం చేయాలి.

– జి.ఝాన్సీలక్ష్మి, జీడీఎస్ ఉద్యోగి, కాపులపాలెం, కాకినాడ డివిజన్

కనీస వేతనం అమలు చేయాలి



కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నెలకు రూ.18 వేలు కనీస వేతనంగా ప్రకటించింది. గ్రామీణ తపాలా ఉద్యోగులకు రూ.6వేల నుంచి రూ.10వేల లోపే వస్తోంది. ఖర్చులు, ధరలు విపరీతంగా పెరిగిపోయిన నేపథ్యంలో మాకు కనీస వేతనం అమలు చేయాలి.వెంటనే ప్రభుత్వం స్పందించాలి. లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం.

– ఎం.శ్రీనివాస్, కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి, రాజమహేంద్రవరం డివిజన్.

నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభం



మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రబాబు

కంబాలచెరువు (రాజమహేంద్రవరంసిటీ): ఆర్ట్స్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సహాయ కేంద్రాన్ని మంత్రి కొల్లు రవీంద్రబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను ఇక్కడ అందించి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ పరిశ్రమలకు మంచి నైపుణ్యతతో కూడిన విద్యార్థులను అందించేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్ కుమార్‌స్వామి మాట్లాడుతూ శిక్షణకు తగిన ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో మంత్రి మొక్కలు నాటారు. సమావేశంలో ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ కృష్ణారెడ్డి, జేకేసీ కో–ఆర్డినేటర్ ఆర్ఎస్.నరసారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇగ్నో ప్రవేశాల గడువు 28 వరకు పొడిగింపు

కంబాలచెరువు (రాజమహేంద్రవరంసిటీ): ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయం(ఇగ్నో)లో ప్రవేశాల గడువును ఈ నెల 28వ తేదీ వరకు పొడిగించినట్టు ఆ స్టడీసెంటర్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముఖరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మాస్టర్ డిగ్రీ, పీజీ డిప్లొమా, డిప్లొమా ఇన్ ప్రొగ్రామ్స్, ఎంకాం, ఎంఎస్‌డబ్ల్యూ, తదితర కోర్సులకు ఆన్‌లైన్ ద్వారా ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ప్రవేశ రుసుం లేదని, అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆర్ట్స్ కళాశాల, ఇగ్నో స్టడీసెంటర్‌లో పొందవచ్చన్నారు. ప్రవేశాల గడువు 28వ తేదీతో ముగుస్తుందని, మరిన్ని వివరాలకు 0883–2433002, 94403 23606 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

జాతీయ చెస్ పోటీల్లో రాణిస్తున్న చైతన్య



చైతన్య సాయిరాం

అమలాపురం: అహ్మదాబాద్‌లో జరుగుతున్న జాతీయ చాలెంజర్స్ చెస్ పోటీల్లో అమలాపురం విక్టరీ అకాడమీకి చెందిన మొగలి చైతన్య సాయిరాం అద్భుత ప్రతిభ కనబరుస్తున్నాడని అకాడమీ ప్రిన్సిపాల్ టీవీ సురేష్‌కుమార్ తెలిపారు. శనివారం జరిగిన 9వ రౌండ్‌లో ఎయిర్ ఇండియాకు చెందిన ఇంటర్నేషనల్ మాస్టర్ షెట్టి రాహుల్‌పై విజయం సాధించాడని చెప్పారు. ఇప్పటి వరకు ఐదు పాయింట్లు సాధించిన చైతన్య పదో రౌండ్‌లో తెలంగాణకు చెందిన దీప్తమ్స్ రెడ్డితో తలపడుతున్నాడని సురేష్ తెలిపారు.

కరీముద్దీన్ సస్పెన్షన్

భానుగుడి(కాకినాడ): రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీఈటీగా పనిచేస్తున్న ఎం.జె.కరీముద్దీన్‌ను సస్పెండ్ చేసినట్టు డీఈవో ఎస్.అబ్రహం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఈ ఉత్తర్వులు అమలవుతాయన్నారు. ఈ విషయమై రాయవరం మండల విద్యాశాఖాధికారికి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థినిని వేధించిన ఆరోపణలపై అతను అరెస్టయిన సంగతి తెలిసిందే.

మందపల్లికి పోటెత్తిన భక్త జనం



మందపల్లి శనీశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో భక్తజన సందోహం



సినీ నేపథ్యగాయకుడు మనోకు స్వామి స్థల పురాణం బుక్ అందచేస్తున్న చైర్మన్ మూర్తి

- శనీశ్వరుడికి అధిక సంఖ్యలో భక్తుల తైలాభిషేకం
- దేవస్థానానికి రూ.17,71,202 ఆదాయం

మందపల్లి (కొత్తపేట): శనిత్రయోదశి పర్వదినం సందర్భంగా కొత్తపేట మండలం మందపల్లి ఉమామందేశ్వర (శనీశ్వర) క్షేత్రానికి భక్తులు తరలివచ్చారు. శనివారం–త్రయోదశి తిథి కలవడంతో పాటు అమావాస్య ముందు ఈ పర్వదినం రావడంతో ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ క్షేత్రానికి తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చి, స్వామికి పూజలు, తైలాభిషేకాలు జరిపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అటు ఏనుగులమహల్ గ్రామం వరకు, ఇటు హైస్కూల్, ఏటిగట్టు వైపు భక్తులు బారులుదీరారు. ఈ సందర్భంగా సుమారు 15 వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. టికెట్ల విక్రయం ద్వారా రూ.15,63,900, వ్యక్తిగత రసీదుల ద్వారా రూ.43,000, ఎంవోలు ద్వారా రూ.7,002, గేట్‌వే పేమెంట్ ద్వారా రూ.1,57,300 ఆదాయం వచ్చినట్టు ఈవో మూర్తి తెలిపారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు మనో సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం పాలకమండలి చైర్మన్ బండారు సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఈవో వి.వి.వి.ఎస్.ఎన్ మూర్తి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

ఆలయానికి భక్తుల విరాళాలు

మహారాష్ట్ర జీవై పాటిల్ యూనివర్సిటీ చైర్మన్ పీడీ పాటిల్, భాగ్యశ్రీ దంపతులు ముఖద్వారం వద్ద శివపార్వతుల విగ్రహాలు ప్రతిష్టించేందుకు రూ.1.16 లక్షలు, హైదరాబాద్‌లో స్థిరపడిన తోట వీరబాబు రూ.40 వేలు విలువ చేసే ఏసీని బహూకరించినట్టు ఈవో తెలిపారు. పాలకమండలి సభ్యులు శీలం శ్రీనివాసరావు, గంధం వీరవెంకట చంద్రమౌళీశ్వరరావు, నల్లా శ్రీరామప్రసాద్, వీరబాబు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం

‘ఏపీజేఏసీ అమరావతి’ తూర్పు గోదావరి జిల్లా చైర్మన్ పితాని

కాకినాడ సిటీ : ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని ‘ఏపీజేఏసీ అమరావతి’ తూర్పు గోదావరి జిల్లా చైర్మన్ పితాని త్రినాథ్ అన్నారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నాయకత్వంలో ఏపీజేఏసీ అమరావతి ఆవిర్భావం నుంచి ఉద్యోగహిత కార్యక్రమాల సాధనలో విజయపరంపర కొనసాగిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలో కీలకమైన ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు పదవీ కాలం 2018 జూలై వరకు కొనసాగించడాన్ని స్వాగతించారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో పెద్ద ఎత్తున నష్టపోయిన ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులకు సమ్మె కాలాన్ని స్పెషల్ లీవ్‌గా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించారు. సమావేశంలో ఏపీజేఏసీ అమరావతి జిల్లా నాయకులు సంసాని శ్రీనివాసరావు, అనిల్‌జాన్సన్, జి.రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలి

జిల్లాస్థాయి ఎథికల్ కమిటీ సమావేశంలో జాయింట్ కలెక్టర్–2 రాధాకృష్ణమూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి

కాకినాడ సిటీ : కళాశాలల్లో యాంటి ర్యాగింగ్ స్క్వాడ్‌లు, డిసిప్లినరీ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ వంటి వికృత చేష్టలను అరికట్టాలని జాయింట్ కలెక్టర్–2 జె.రాధాకృష్ణమూర్తి కోరారు. శనివారం కలెక్టరేట్‌లో కళాశాల విద్యార్థుల లో ఆత్మహత్యల నివారణపై ఏర్పాటైన జిల్లాస్థాయి ఎథికల్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కళాశాల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు తరచూ జరుగుతున్న నేపథ్యంలో ఇందుకు దారితీస్తున్న అంశాలపై అధ్యయనం చేసి నివారణ చర్యలు సూచించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసిందని, ఈ కమిటీ సూచనలు జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు కళాశాలల్లో అమలు చేయాలన్నారు. జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్–2, ఆర్‌జేడీ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, రీజనల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్, జిల్లా ఒకేషనల్ విద్యాధికారి, మహిళా సంక్షేమశాఖ అధికారి, విద్య, సైకాలజీ రంగాల నుంచి పౌర సమాజ సభ్యులతో ఏర్పాటైన ఎథిక్స్ కమిటీ కళాశాలల్లో ఈ సూచనల అమలును పర్యవేక్షిస్తుందన్నారు. విద్యార్థులు క్షణికావేశంలో విపరీత చర్యలకు పాల్పడకుండా మానసిక పరిణతి, స్థైర్యం కల్పించేందుకు ప్రతి కళాశాలలో సీనియర్ అధ్యాపకులు, బెస్ట్ స్టూడెంట్ల ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ టీములు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్‌జేడీ వైవీ సుబ్బారావు, ఆర్ఐఓ ఎ.వెంకటేష్, డీవీఓ హెప్సీరాణి, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

మానసిక స్థైర్యాన్నిచ్చి ప్రోత్సహించాలి

- జేసీ డాక్టర్ మల్లికార్జున
- హెచ్ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ
- హెచ్ఐవీ విద్యార్థి దత్తత స్వీకరణకు ప్రకటన

కాకినాడ సిటీ: హెచ్ఐవీ ప్రభావిత పిల్లలకు అందరి విద్యార్థుల లాగే విద్యనందించాలని, వారిలో మానసిక స్థైర్యాన్ని పెంచి ప్రోత్సహించాలని జేసీ డాక్టర్ మల్లికార్జున సూచించారు. శనివారం రిలయన్స్ ఆధ్వర్యంలో చిరుదీపం కార్యక్రమం కింద కాకినాడ, వేట్లపాలెం, క్లస్టర్ ప్రాంతాల్లో హెచ్ఐవీ బాధిత పిల్లలకు పౌష్టికాహారాన్ని, దుస్తులు, పుస్తకాలను కాకినాడలోని రోటరీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. జేసీ మాట్లాడుతూ హెచ్ఐవీ బాధిత పిల్లలు క్రమం తప్పకుండా వైద్యం తీసుకుంటూ సాధారణ జీవితాన్ని గడపవచ్చని, ఏవిధమైన భయం లేకుండా మానసికస్థైర్యంతో ముందుకు సాగాలని వారికి సూచించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహకరిస్తామన్నారు. ఈ పిల్లలకు కోరిన చోట పాఠశాలల్లో ప్రవేశాలు కల్పిస్తామని, చదువు ఆపివేసిన విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. వీరికి ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా రుణసౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ పిల్లల తల్లిదండ్రులు సోమవారం జరిగే ప్రజావాణిలో తనను నేరుగా కలిసి వారి అవసరాలను చెప్పాలన్నారు. హెచ్ఐవీ బాధిత ఒక విద్యార్థిని దత్తత తీసుకుని, ఆ విద్యార్థి సంరక్షణ బాధ్యత చేపడతానని జేసీ ప్రకటించారు. రిలయన్స్ జీఎం హెచ్ఆర్ ఎం.నాగిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రిలయన్స్ ఆధ్వర్యంలో 100 కోట్ల మేర సీఎస్ఆర్ నిధులతో వివిధ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, హెచ్ఐవి బాధిత పిల్లలకు సహాయం చేసేందుకు రిలయన్స్ ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్నారు. సమాచారశాఖ ఉప సంచాలకులు ఎం.ఫ్రాన్సిస్, రిలయన్స్ సీఎస్ఆర్ మేనేజర్ పి.సుబ్రహ్మణ్యం, ఉమా మనోవికాసకేంద్రం డైరెక్టర్ ఎస్పీ రెడ్డి, పరివర్తన వ్యవస్థాపకులు వి.రామకృష్ణ, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎంవీఎస్ మూర్తి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ మల్లికార్జున

విలీన మండలాల బంద్ విజయవంతం



ఎటపాక మండలం నెల్లిపాక జాతీయరహదారిపై రాస్తారోకో చేస్తున్న నిర్వాసితులు

చింతూరు : పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులందరికీ చట్టప్రకారం ఆర్ అండ్ అండ్ ప్యాకేజీని అమలు చేసిన తర్వాతే ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేపట్టాలనే డిమాండ్‌తో ముంపు మండలాల్లో శనివారం చేపట్టిన బంద్ విజయవంతమైంది. చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక మండలాల్లో విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, షాపులు, పెట్రోలు బంకులు, బ్యాంకులు మూతపడ్డాయి. అఖిలపక్షం ఆధ్వర్యంలో నాయకులు, నిర్వాసితులు పలుచోట్ల ర్యాలీలు, రాస్తారోకో నిర్వహించారు. చింతూరులో మెయిన్ రోడ్ సెంటర్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకోలో భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, చింతూరు ఎంపీపీ చిచ్చుడి మురళి తదితరులు పాల్గొన్నారు. మోతు గూడెంలోను బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా వీఆర్‌పురం మండలం రేఖపల్లి జంక్షన్‌తో నిర్వహించిన రాస్తారోకోలో భద్రాచలం ఎమ్మెల్యే రాజయ్య, మాజీ ఎంపీ మిడియం బాబూరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను గాలికొదిలి కేవలం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకే మొగ్గుచూపుతూ ఒంటెత్తు పోకడలు పోతోందన్నారు. అలాగే కూనవరం మండలం టేకులబోరు జంక్షన్‌లో ఉదయం ఐదు నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ వివిధ పార్టీలన నాయకులు, నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ప్రదర్శనలో అఖిలపక్ష నేతలు కృష్ణమూర్తి, కొమరం పెంటయ్య, మేకల నాగేశ్వరరావు, శ్యామల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎటపాక మండలం నెల్లిపాకలో జాతీయరహదారిపై అఖిలపక్ష నాయకులు గంటసేపు రాస్తారోకో చేశారు. ఇక్కడ భారీ ర్యాలీ కూడా జరిగింది. తానికొండ వాసు, ఐ.వెంకటేశ్వర్లు, బీబీజీ తిలక్, మర్లపాటి నాగేశ్వరరావు తదితరులు బంద్‌కు నాయకత్వం వహించగా పలు గ్రామాల నిర్వాసితులు పాల్గొన్నారు.

కాపు జాతి అంతా ముద్రగడ వెంటే

- బాబుకు బుద్ధి చెప్పేందుకు సిద్ధం కావాలి
- కాపు నాయకుల పిలుపు

కిర్లంపూడి : భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పేందుకు కాపులంతా సిద్ధంగా ఉండాలని యావత్ కాపు జాతి ముద్రగడ వెంట నడిచేందుకు సిద్ధంగా ఉండాలని పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం, కొవ్వూరు నియోజకవర్గం, చాగల్లు, కొవ్వూరు, తాళ్లపూడి మండలాలకు చెందిన పలువురు కాపు నాయకులు అన్నారు. శనివారం ముద్రగడ నిరసన దీక్ష శిబిరాన్ని వారు సందర్శించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాపు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు కాపుజాతికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుర్తు చేయడం కోసం తమ నాయకుడు ముద్రగడ పద్మనాభం నిరవధిక పాదయాత్ర తలపెడితే పాదయాత్రను అడ్డుకోవడమే కాకుండా గృహనిర్బంధం చేయడం రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆందోళన చేపడుతుంటే కాపుజాతిని అన్ని విధాలా అణచివేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర మంత్రివర్గంలోని కొందరు మంత్రుల చేత ముద్రగడపై ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శలు చేయిస్తున్నారన్నారు. కాపుజాతి భావితరాల కోసం తన రాజకీయ జీవితాన్ని సైతం పణంగా పెట్టి 1994లో జీఓ నంబర్ 30ని సాధించిన ఘనత ముద్రగడకే దక్కుతుందన్నారు. ఆ జీఓను అమలు చేయాలని అడుగుతుంటే కాపు జాతి మీద సెక్షన్ 30, 144 అమలు చేసి అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కాపుజాతి ఆగ్రహానికి గురైతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తానేటి వనిత, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, తోట రామకృష్ణ, బీసీ నాయకులు గారిపాటి కృష్ణ ముద్రగడ ఉద్యమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులతో పాటు పశ్చిమగోదావరి జిల్లా కాపు నాయకులు జి.సురేంద్రకుమార్, దొడ్డా పార్థసారథి, బండి పట్టాభిరామయ్య (మీసాల అబ్బులు), జుట్టా యేడుకొండలు, పిండి మంగరాజు, గవర సర్వారాయుడు, దూళిపూడి సూరిబాబు, కోలా గణేష్, ముత్యాల శ్రీనివాస్, శ్రీరంగం దానకృష్ణ, పోలిశెట్టి సత్యనారాయణ, నామా ప్రకాష్‌రావు, ఒంగోలు పోశిబాబు తదితరులు పాల్గొన్నారు.



ముద్రగడకు మద్దతు తెలియజేస్తున్న పశ్చిమ గోదావరి జిల్లా మాజీ ఎమ్మెల్యే తానేటి, మాజీ ఎమ్మెల్సీ శివరామకృష్ణ

దోమల ముఠా... రూ.కోట్లు సఫా

- వణుకు పుట్టిస్తున్న మశకాలు
- నిర్మూలనకు ఏటా రూ.309.09 కోట్ల భారం
- నేడు ప్రపంచ దోమల నివారణ దినం

కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. ఆరోగ్యంపై దాడి చేస్తుంది. ఆస్పత్రుల చుట్టూ తిరిగేలా చేస్తుంది. జేబులను గుల్ల చేస్తుంది. ఇదంతా ఎవరి గురించి అనుకుంటున్నారా..మన రక్తం పీల్చే దోమలే. మహా అయితే 20 రోజులు మాత్రమే బతికే చిన్నపాటి కీటకం. జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని, బడ్జెట్‌ను పీల్చి పిప్పి చేస్తుంది.

- రాయవరం, కపిలేశ్వరపురం (మండపేట) :



జిల్లాలో దోమలు విజృంభిస్తున్నాయి. మలేరియా, టైఫాయిడ్, డెంగీ జ్వరాలను వ్యాప్తి చేస్తూ..నిత్యం వేలాది మంది ఆస్పత్రుల పాలయ్యేలా చేస్తున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఏటా అవి పెరుగుతూనే ఉన్నాయి. జిల్లా ప్రజలు తమ బడ్జెట్‌లో ఏటా కోట్లాది రూపాయల్ని మింగేస్తున్నాయి. ఈ నెల 20న ప్రపంచ దోమల దినం నేపథ్యంలో జిల్లాలో వాటి వల్ల ఎంత నష్టం జరుగుతుంది..ఎంత ఖర్చు చేస్తున్నారు..తదితర వివరాలతో 'సాక్షి' అందిస్తున్న కథనం.

ప్రపంచ దేశాలను సైతం..

'500 మిల్లీగ్రాముల బరువు కూడా లేని దోమ ప్రపంచంలోని అగ్రరాజ్యాలను కూడా వణికిస్తోంది. ప్రపంచానికి పెద్దన్న అమెరికా జికా వైరస్‌ను వ్యాప్తి చేసే దోమకాటును కాచుకోవడం ఎలా అని మల్లగుల్లాలు పడుతోంది. ప్రపంచ దేశాలకు అన్నింటా సవాలు విసిరే చైనాకు ఏడీస్ ఈజిప్ట్ సవాలు విసురుతోంది. భూతల స్వర్గం అని పిలిచే ఫ్రాన్స్‌లో టైగర్ దోమలు భయపెడుతున్నాయి. అగ్రదేశాల్లో ఒకటైన బ్రిటన్‌కు కూడా దోమల బాధ తప్పడం లేదు.

దోమల దినంగా...ఎందుకంటే..



రొనాల్డ్ రాస్

ప్రపంచానికి కామన్ శత్రువుగా మారిన దోమ ఆటలు కట్టించడానికి సర్ రోనాల్డ్ రాస్ శతాబ్దం క్రితమే రంగంలోకి దిగారు. 1897లో ఆయన దోమల ద్వారానే మలేరియా జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని నిర్ధారించారు. ఈ పరిశోధనలకు గానూ ఆయనకు నోబెల్ బహుమతి కూడా వచ్చింది. లండన్ స్కూల్ ఆఫ్ హైజెనిక్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆగస్టు 20వ తేదీని అంతర్జాతీయ దోమల నివారణ దినంగా ప్రకటించింది.

ఇదీ ఇంటింటా దోమల ఖర్చు...

పట్టణాలు, పల్లెలనే తేడా లేకుండా దోమలు ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నాయి. జిల్లాలో జనాభా 51 లక్షల 51 వేలకు పైగా ఉన్నారు. కుటుంబాల సంఖ్యను గణిస్తే 12.87 లక్షల కుటుంబాలుగా లెక్క తేలింది. వీటి నివారణకు ఒక్కో కుటుంబం సగటున నెలకు రూ.200 వంతున జిల్లా ప్రజలు నెలకు రూ.25,75,77,400 వెచ్చిస్తున్నారు. బ్యాట్‌లు, మస్కిటో రిపెల్లెంట్లు, దోమ తెరలు వంటి వాటి కోసం ఏటా 309.09 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు.

దోమల ట్యాక్స్ కూడా..

జీఎస్‌టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి దోమల నియంత్రణ బడ్జెట్‌పై అదనపు భారం పడుతోంది. ఓ వైపు పారిశుద్ధ్య పన్ను కింద పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఇళ్ల యజమానులు పన్నులు చెల్లిస్తూనే ఉన్నారు. దోమల నివారణకు వినియోగించే లిక్విడ్స్, రిపెల్లెంట్స్ వంటి వాటిపై జీఎస్‌టీ విధించడంతో ఆ పన్ను భారాన్ని కూడా ప్రజలు మోయాల్సి వస్తున్నది.

అధికారిక లెక్కల ప్రకారం మలేరియా, డెంగీ కేసుల వివరాలు ఇలా ఉన్నాయి..

	డెంగీ	మలేరియా
2015	54	4322
2016	216	4927
2017	22	2017

అనధికారికంగా మరిన్ని కేసులు నమోదైనట్లు సమాచారం. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన కేసుల్లో చాలా వరకు వీటిలో నమోదు కానట్లు సమాచారం.

'చెత్త'శుద్ధి లేనందువల్లే..

ప్రధాన కారణం క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య పరిస్థితులు. జిల్లాలోని 12 పట్టణాలకు గానూ 555 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా కేవలం 393 మెట్రిక్ టన్నుల చెత్తను మాత్రమే జనావాసాల నుంచి బయటకు తరలించగలుగుతున్నారు. నగరమైన కాకినాడలో రోజుకు 173 టన్నుల చెత్తకు గానూ 140 టన్నులను, రాజమహేంద్రవరంలో 190 మెట్రిక్ టన్నుల చెత్తకు గానూ 84 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించే సామర్థ్యం మాత్రమే ఉంది.



అంగరలో రహదారిపైకి పొర్లుతున్న మురుగునీరు

మరణాలు తగ్గుముఖం



మూడేళ్లుగా జిల్లాలో మలేరియా, డెంగీ మరణాలు నమోదు కాలేదు. మలేరియా నిర్మూలనకు ఏజెన్సీలో అక్టోబరు నాటికి మూడు లక్షల దోమ తెరల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం.

– పీఎస్ఎస్ ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి

అవగాహనే ప్రధాన ఆయుధం



వ్యాధి సోకినప్పుడు పరిస్థితి విషమించి ప్రాణాపాయం కలుగుతుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండే కుండీలు, ఉపయోగంలో లేని వస్తువులను నివాస ప్రాంతాల నుంచి తొలగించడం చేయాలి.

– కె.శివరంజిని, వైద్యాధికారిణి, అచ్యుతాపురం పీహెచ్‌సీ



వ్యాధికారిణి క్యూలెక్స్ దోమ



ఈ చిట్కాలు పాటిస్తే..

దోమలు కుడితే ఎంతటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలుతాయో అందరికీ తెలిసిందే. టైఫాయిడ్, మలేరియా, డెంగీ వంటి జ్వరాలకు దోమలే కారణం. మన ఇళ్లలో సాధారణంగా వాడే కాయిల్స్, మస్కిటో రిపెల్లెంట్స్ కొందరికి పడవు. శ్వాసకోశ సమస్యలను తెచ్చి పెడతాయి. అలాంటి సందర్భాల్లో సహజ పద్ధతులు పాటిస్తే దోమల నుంచి దూరంగా ఉండవచ్చు. అదెలా అంటే...



వేపనూనె దోమలను తరిమి కొట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. దీని వాసనను దోమలు భరించలేవు. వేప, కొబ్బరి నూనెలను సమాన భాగాలుగా తీసుకుని బయటకు కనిపించే శరీర భాగాలపై రాసుకుంటే దోమలు దరి చేరవు.

ఇళ్లలోకి దోమలు ప్రవేశించే కిటికీల వంటి ద్వారాల వద్ద తులసి మొక్కలను పెంచాలి. ఇవి దోమలను దూరం చేస్తాయి. దోమలు వృద్ధి చెందకుండా చూస్తాయి.



లెమన్ ఆయిల్(నిమ్మ నూనె), యూకలిప్టస్ ఆయిల్ మిశ్రమం దోమలను తరిమి కొడుతుంది. ఇది సహజ సిద్ధమైన యాంటీ సెప్టిక్‌గానే కాకుండా ఇన్‌సెక్ట్ రిపెల్లెంట్‌గానూ పనిచేస్తుంది. రెండింటినీ సమభాగాల్లో కలిపి శరీరంపై రాస్తే దోమలు దరిచేరవు. ఇళ్లలోని దోమలను చంపడంలో కర్పూరం మెరుగ్గా పనిచేస్తుంది. ఇతర అన్ని పదార్థాల కంటే అధికంగా మస్కిటో రిపెల్లెంట్ గుణాలు ఇందులో ఉన్నాయి. బయటి నుంచి వచ్చే అన్ని ఖాళీ ప్రదేశాలను మూసిన తర్వాత కర్పూరాన్ని వెలిగిస్తే దాని నుంచి వచ్చే పొగకు దోమలు మాయమవుతాయి. అలాగే వెల్లుల్లి వాసన కూడా దోమలను దూరంగా ఉంచుతుంది.





సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి. చిత్రంలో వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు, కో-ఆర్డినేటర్లు

సార్వత్రిక విజయానికి

కాకినాడ నాంది కావాలి

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి
- కార్పొరేషన్ ఎన్నికలపై సమన్వయకర్తలతో సమీక్ష

కినాడ : రానున్న సార్వత్రిక న్నికల విజయానికి కాకి డ కార్పొరేషన్ ఎన్నికల జయం నాంది వాలని వైఎస్సార్ ంగ్రెస్ పార్టీ రాష్ట్ర ధాన కార్యదర్శి .విజయసాయిరెడ్డి ర్కొన్నారు. స్థానిక స్వీఎన్ గ్రాండ్ ఫంక్షన్ లులో శనివారం సాయం ం ఏర్పాటు చేసిన ఉభయ దావరి, విశాఖ, విజయన రం, శ్రీకాకుళం, కృష్ణాజిల్లాల పార్టీ మన్వయకర్తల సమావేశానికి వైఎస్సార్ పీజిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు అధ్యక్షత హించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయసాయిరెడ్డి ాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణ, లుగుదేశం ప్రభుత్వ అవినీతి అరాచక పాలన వంటి అంశాలు ర్టీని విజయం వైపు నడిపించగలవన్నారు. కాకినాడలో బీజేపీ పొత్తు కొనసాగిస్తూ నంద్యాలలో మాత్రం ఆ పార్టీతో ంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్న టీడీపీ వైఖరిని కూడా ండగట్టి ప్రజలకు తెలియజెప్పాలన్నారు. సర్వే నివేదికల కారం 30 స్థానాలకు పైగా వైఎస్సార్‌సీపీ కై వసం చేసు ంటుందని, పార్టీ శ్రేణులు, సమన్వయకర్తలు మరింత కష్టపడి నిచేస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉండగలవన్నారు. ప్రతి డపకు వెళ్లి నవరత్న పథకాలతోపాటు తెలుగుదేశం ప్రభుత్వ వంచనను ప్రజలకు తెలియచెప్పాలన్నారు. ఈ ఎన్నికల్లో సీట్ల పంపిణీలో అన్ని వర్గాలకు అవకాశం కల్పించాం కానీ బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వలేకపోయామని, దానికి కారణం ఎవరూ దరఖాస్తు చేసుకోకపోవడమే అన్నారు. మేం గెలిచాక వీరికి సముచిత స్థానం కల్పిస్తాం..అని అన్నారు.

సమావేశంలో మాజీ మంత్రులు ఎం.పార్థసారథి, కొప్పన మోహనరావు, ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, గిడ్డి ఈశ్వరి, విశ్వసరాయి కళావతి, బూడి ముత్యాల నాయుడు, కోన రఘుపతి, కంబాల జోగులు, పి.రాజన్నదొర, విశాఖ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, విజయనగరం జిల్లా పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు కారుమూరి నాగేశ్వరరావు, గొల్ల బాబూరావు, తానేటి వనిత, రౌతు సూర్యప్రకాశరావు, అల్లూరి కృష్ణంరాజు, పెండెం దొరబాబు, పాముల రాజేశ్వరిదేవి, పి.బాలరాజు, పాతపాటి సర్రాజు, మల్లా విజయప్రసాద్, తోట సుబ్బారావు నాయుడు, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆకుల వీర్రాజు, గిరిజాల బాబు, వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, జెడ్పీ ప్రతిపక్ష నాయకుడు సాకా ప్రసన్నకుమార్, అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి వలవల బాబ్జి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు కొల్లి నిర్మలాకుమారి, సిరిపురపు శ్రీనివాసరావు, పెట్టా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, మిండగుదిటి మోహన్, వట్టికూటి రాజశేఖర్, చెల్లుబోయిన శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కర్రి నారాయణరావు, బీసీసెల్ కార్యదర్శులు బొబ్బిలి గోవిందు, అల్లి రాజబాబు, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, వివిధ జిల్లాల కో–ఆర్డినేటర్లు పెనుమత్స సురేష్‌బాబు, కరణం ధర్మశ్రీ, ప్రగడ నాగేశ్వరరావు, బొడ్డేడ ప్రసాద్, కోలా గురువులు, అన్యంరెడ్డి అదీప్‌రాజు, బొడ్డేటి ప్రసాద్, దయ్యాల నవీన్ బాబు, గున్నం నాగబాబు, సలాది వెంకట్రావు, కౌలు శ్రీనివాస రావు, గున్నం నాగబాబు, రాష్ట్ర పార్టీ నాయకులు కొయ్య ప్రసాద్‌రెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, పక్కి దివాకర్, ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కోటగిరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.వేల కోట్ల అవినీతికి తెరతీసిన టీడీపీ : ధర్మాన

జిల్లా పరిశీలకుడు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాద రావు మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక రూ.వేలకోట్ల అవినీతికి తెరతీసిందని విమర్శించారు. కమిషన్ల కోసం కక్కుర్తిపడి ఎత్తిపోతల పథకాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ఎన్నో గొప్పలు చెప్పినా స్మార్ట్‌సిటీ ముందుకు సాగడంలేదన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని మెజార్టీ స్థానాలు గెలుచుకుని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోగలమన్నారు.

భేతాళ మాంత్రికుడిలా చంద్రబాబు : చెవిరెడ్డి

కార్పొరేషన్ ఎన్నికల కోర్ కమిటీ సభ్యుడు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ మూడున్నరేళ్ళుగా ఎన్నో అరాచకాలు, దౌర్జన్యాలు, వేధింపులను ఎదుర్కొన్నారని, పార్టీ శ్రేణులు ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి రానున్న సార్వత్రిక విజయానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. కుట్రలు, కుతంత్రాలతో భేతాళ మాంత్రికునిగా మారిన చంద్రబాబుకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు ఆలీబాబా 40 దొంగల్లా.... ఇప్పుడు చంద్రబాబు... 40 దొంగలు(మంత్రులు) త్వరలోనే ఇక్కడ ఎన్నికలపై విరుచుకుపడే పరిస్థితి ఉందన్నారు. వీరిని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలన్నారు.

ఇవి ప్రీ ఫైనల్స్ : పిల్లి సుభాష్ చంద్రబోస్

ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలను ప్రీ ఫైనల్స్‌గా అభివర్ణించారు. పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ అధికారపార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చేందుకు కూడా రూ.10 లక్షలు వసూలు చేసినట్టుగా ఆరోపణలు ఉన్నాయని, దీనిని బట్టి ఆ పార్టీ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజల్లో మంచి ఆదరణ కనిపిస్తోందని, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించగలదని ధీమాగా చెప్పారు. సిటీ కో–ఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ కాకినాడ మేయర్‌పీఠాన్ని కైవసం చేసుకుని పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇస్తామన్నారు. మరో కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్ మాట్లాడుతూ గడచిన పాతికేళ్లలో కాకినాడ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన దాఖలాలు లేవని, ఇప్పుడు కూడా అదే ఒరవడి కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లాకు చెందిన రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కొండా రాజీవ్‌గాంధీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు అత్తిలి సీతారామస్వామి, శెట్టిబత్తుల రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రావు చిన్నారావు, జాన్ వెస్లీ, మిండగుదిటి మోహన్, విశాఖజిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్, ముమ్మిడివరం ఫ్లోర్ లీడర్ కాశి మునికుమారి, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి అల్లి రాజబాబు, మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూచనలిచ్చారు.

ఏం సాధించారో

ప్రజలకు సమాధానం చెప్పాలి

- ఆర్టీసీ విద్యుత్ ఛార్జీలు పెంచారు
- ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టారు
- ఓటు అడిగే హక్కు తెలుగుదేశానికి లేదు
- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

కాకినాడ : అధికారంలోకి వచ్చాక గడచిన మూడేళ్లలో ప్రజల కోసం ఏం చేశారో సమాధానం చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ నేతలకు ఉందని వైఎస్సార్‌సీపీ జిల్లా పరిశీలకులు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. స్థానిక ఎస్వీఎన్ ఫంక్షన్ హాలులో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక మాయమాటలతో అడుగడుగునా ప్రజలను దగా చేసిందని విమర్శించారు. భూములు, ఆస్తుల విలువలు పెంచడం, మూడుసార్లు ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు పెంచడం ద్వారా ప్రజలపై పెనుభారాన్ని మోపిందన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఎక్కడా లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లోనే విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో పౌరుల జీవన ప్రమాణాలు రోజురోజుకి దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్‌సిటీకి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని ఆర్భాటం చేసిన టీడీపీ నాయకులు వాస్తవ పరిస్థితిని ఎందుకు బయటకు చెప్పడం లేదని నిలదీశారు. పట్టుమని పది కోట్ల రూపాయల పనులు కూడా ఇక్కడ జరగలేదన్నారు. రూ.రెండువేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన వాటా సొమ్ము విడుదల చేయక కేంద్రం నిధులు రావడం లేదని పేర్కొన్నారు. ఇదంతా టీడీపీ వైఫల్యం కాదా అని నిలదీశారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చే ముఖ్యమంత్రి వీటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. నిజాయితీ కలిగిన ఐవైఆర్ కృష్ణారావు వంటి అధికారిని సాగనంపడం, కాపులు, మత్స్యకారులు, ఎస్సీలు వంటి అనేక వర్గాలను నమ్మించి మోసం చేయడం వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి, జిల్లాపార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, పిఏసీ సభ్యులు పినపే విశ్వరూప్, ఎమ్మెల్యేలు దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన వేణు, తదితరులు ఉన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా పరిశీలకులు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు. చిత్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, పీఏసీ సభ్యులు పినిపే విశ్వరూప్ తదితరులు

సాయి బృందావనం మెగా టౌన్‌షిప్

Gateway of Grand Living

నడకుదురు హైవే రోడ్డుకు చేర్చి సాయిబాబా గుడి వద్ద

- కాకినాడ సిటీకి 3 కి.మీ.
- జాతీయ 216 హైవే రోడ్డుకు ½ కి.మీ
- 40' అడుగుల బి.టి. రోడ్లు
- ఓపెన్ ఎయిర్ థియేటర్
- ఓపెన్ ఆడిటోరియం
- కాంక్రీట్ డ్రైనేజ్
- ప్లాట్ ఫామ్స్
- ల్యాండ్ స్కేప్ గార్డెన్
- చిల్డ్రన్ ప్లే గ్రౌండ్
- వాకింగ్ ట్రాక్
- ఎలక్ట్రిసిటీ
- స్వీట్ గ్రౌండ్ వాటర్

శ్రీ షిరిడి సాయి హౌసింగ్స్

సాయిబృందావనం టౌన్ షిప్, నడకుదురు.

88867 58181

95531 81181

www.ssshousings.com



■ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం దగ్గరలో కె.యన్.రోడ్ పక్కన 2600 చ॥గ స్థలం అమ్మకమునకు కలదు సంప్ర॥ 99085 27427, 79895 46672. [P- 856154]

PLOT FOR SALE

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/–, 8200/– మీ సొంతం. ✆ 92464 60822 [B-359]

■ కాకినాడ **DTCP** అప్రూవడ్ ఫ్లాట్స్ రామేశ్వరం E/F, 162 SY తొల్లంగి, W/F 168 SY. ADB Road E/F 200 SY. అమ్మకం సంప్ర: 9440578378 [C-617240]

■ కాకినాడ రామేశ్వరం రోడ్డుకు దగ్గరలో వెస్ట్ ఫేసింగ్ 127 చ.గ. స్థలం అతి తక్కువ ధరకే అమ్మబడును. 7013927523. [ONLINE-2485]

■ కాకినాడ : DTCP అప్రూవల్ 201 గజాలు (33x55)40 Feet road గంగానపల్లెSKS లేఅవుట్ back side. (నో బ్రోకర్స్) సంప్ర: 9553321860 [C-617245]

FLAT FOR SALE

■ రాజమండ్రి – A.V.A. రోడ్ హైవే దగ్గరలో 2BHK, 3BHK, E&W/F ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 81432 22277 & 92933 39999 [R-147]

కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు

DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు కాకినాడ - రామచంద్రపురం 100 ft హైవేరోడ్‌కు చేర్చి NH 216 బైపాస్‌రోడ్ జంక్షన్‌కు 2 KM దూరంలో పెనుగుదురు వద్ద రోడ్ ఫేసింగ్ స్థలం 260 చ॥గజములు నుండి 2000 చ॥గజములు వరకూ విడివిడిగా గాని, మొత్తముగా గాని అమ్మకమునకు కలదు. షోరూమ్స్, షాపింగ్ మాల్స్ వంటి వాటికి అనుకూలము.

Contact:

95531 81181

88867 58181

■ రాజమండ్రి, బొమ్మూరు ఏరియా, రమాదేవి గార్డెన్స్ గ్రేటెడ్ కమ్యూనిటీలో E/F 2BHK డీలక్స్ ఫ్లాట్ ఫుల్ కబోర్డ్ & సీలింగ్ వర్క్ చేసిన గ్రౌండ్ ఫ్లోర్ విత్ రిజిస్ట్రేషన్‌తో 16 లక్షలకే అమ్మబడును. 93969 99669. [R-840339]

■ **1700 Sft** 3 BHK Flats for sale east/west facing sasikantnagar near RTO Office Kakinada.Con: 7702128666 [C-884993]

■ **Gannavaram, Vijayawada, Sai Constru** ctions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]

■ **EF 3 BR flats 1st n 4th** floors great quality 1600 sft 58 sqyds in Credence Pinnacle, All Bank Colony, JK Gardens, Rjy. Cell: 91333 44570. [R-10417]

■ **26లక్షలకే ఫ్లాట్. మోరంపూడి** సెంటర్‌లో 2BHK, 1050 SFT లిఫ్ట్, కార్ పార్కింగ్ అన్ని సదుపాయాలతో W/F ఫ్లాట్ బ్యాంక్ లోన్ సదుపాయంతో అమ్మకం. సం॥ప్ర. 93941 23694. [R-10419]

■ **రాజమండ్రి, వీరభద్రపురం,** ఇన్‌కంటాక్స్ ఆఫీస్ వెనుక వీధిలో 'సత్యవాణి రెసిడెన్సీ' నందు రెడీ టు ఆక్యుపెన్సీగా గల E/W 1500 Sft. తో 3BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్ ఫెసిలిటీ కలదు. (హిందువులకు మాత్రమే) సెల్: 99894 99028. [R-293]

HOUSE FOR SALE

■ **అమలాపురం గాంధీనగర్‌లో** 8.78 సెంట్లులో బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Cont : 98493 49524. [R-860024]

■ **రాజమండ్రిలో మీ స్థలంలో / స్థలం చూపించి** 100% వాస్తు, ఖచ్చితమైన నాణ్యతా ప్రమాణాలతో, అందంగా భవనం నిర్మించి ఇవ్వబడును. సంప్ర॥ 94920 01119. [R-38]

స్థలం అమ్మకం

రాజమండ్రి మోరంపూడి సెంటర్ నుండి 6 కి॥మీ దూరంలో ఉన్న పుణ్యక్షేత్రం గ్రామంలో 800 చ॥గ॥లలో షెడ్ మరియు 900 చ॥గ॥లు ఖాళీ స్థలంతో మొత్తం 1700 చ॥గ॥లు 75 HP కరెంట్‌తో గొడౌన్/ఫ్యాక్టరీకి పనికి వచ్చే స్థలం అమ్మకంనకు కలదు.

సెల్ : 9963337777

LAND FOR SALE

■ రాజమండ్రి – భూపాలపట్నంలో తారు రోడ్డుకు దగ్గరగా 3 ఎకరముల జీడిమామిడి తోట అమ్మబడును. సంప్ర॥ 96182 17658 & 94905 65818. [R-238]

R/E WATNED

■ **WANTED 10 to 100 Acres of Lands** Contact: Phone 07708215904 / 08667645151. [IA-6651]

COMMERCIAL

■ కాకినాడ : NH-216 ఓల్డ్ గైగోలు పాడు రామాలయం వెనుక 2400 sft గల G+2 బిల్డింగ్ two car parking గెస్ట్‌హౌస్ ఆఫీసర్స్ రెసిడెన్సీ/ ఆఫీసులకు అద్దెకు ఇవ్వ బడును.సంప్ర: 9100121 227/ 9676237963 [C-617244]



BUSINESS OFFER



■ **రూ.75000/– లకే పేపర్ ప్లేట్స్ మిషన్లు కలవు.** రా మెటిరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిష్టర్డ్ కంపెనీ. సంప్ర॥ 97014 10924. [R-212]

■ **అక్షయ్ అతి తక్కువ (6వేలు)** పెట్టుబడితో ఎక్స్‌పోర్టు క్యాండిల్స్ తయారు చేసి ఎక్కువ ఆదాయం పొందవచ్చు. షెల్టన్ ఎదురుగా రాజమండ్రి. సెల్ : 8500111283. [R-840300]

■ **చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ** నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించు కోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884224]

■ **https://www.sundaykart.com/Franchise** start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■ **తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు** చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040–40021822. [H-618886]

■ **Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు** సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ **మీ ఇంటివద్ద నుంచే అధిక ఆదాయం** సంపాదించుకోండి. ఎటువంటి అనుభవం అవసరం లేదు. (P/F) ట్రైనింగ్ ఇవ్వబడును. Age: 18+ అందరూ అర్హులే. ✆ 93478 73555 [V- 596765]

■ **శ్రీశైల ఆయుర్వేద ఫార్మసీ వారిచే** ఆయుర్వేద వైద్యం మరియు క్లీనిక్‌లు పెట్టుకొనుటకు ఆసక్తి గల వారు అన్ని మండలాల నుండి సంప్రదించగలరు. Ph: 78935 85777, 79952 28616. [R-840240]

■ **Learn & Earn in Commodity,** Stocks, Forex Trading with low brokerage charges. Free Online technical analysis training. Ph: 97038 88872. www.mydemat.com [V- 360]

GOLD FINANCE



■ **బ్యాంకులు, ఇతర ప్రైవేటు** సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-840348]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

ASTROLOGY



■ **పుట్టిన తేదీని బట్టి రాజకీయ,** విదేశీ, విద్య, ఉద్యోగ, వివాహ, వ్యాపారం మరియు మీ పేరులో గల దోషాలకు పరిష్కారం చెప్పబడును. నాగలక్ష్మీ జ్యోతిష్యాలయం. సెల్: 90101 68196. [R-840239]

HEALTH CARE



■ **H.I.V. వ్యాధిగ్రస్తులకు** CD4 కౌంట్ పెరుగుదలకు, ఆయుర్వేద చికిత్స మరియు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చూడబడును. అపాయింట్‌మెంట్ కొరకు రామకృష్ణ, రావులపాలెం. సెల్ :98662 54584 [R-840118]

LOANS & FINANCE

HOME LOANS

ఆదాయంతో సంబంధం లేకుండా

HOME/MORTGAGE/BUSINESS/PL LOANS

(మీ ఆస్తిపై) అతి తక్కువ వడ్డీకి

5 రోజులలో లోను ఇవ్వబడును

IBL HOME LOANS

✆ 9966622394

MARRIAGE BUREAU



వధువు కావలెను

■ డైవర్సీ 2వ పెళ్లి 39 సం॥, కుల ప్రసక్తి లేదు. ఎత్తు 5.9 ప్రవేటు జాబ్. 30,000 జీతం. స్థిరాస్థి 50 లక్షలు. పిల్లలు లేని ఒంటరి వరునకు సాంప్రదాయ వధువు కావలెను. 73829 81044. [R-840478]

NP AV

PC, Laptop Tablet, Mobile

सुरक्षा

Ransomware Protection

www.npav.net

92.72.70.70.50

98.22.88.25.66



■ **ONE SITTING/YEAR** WISE 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc., MBA, Diploma, B.Tech SV. Rjy. 78424 24824, Kkd 96662 42513. [R-24]

■ **Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 81848 04474, 95738 86603. [P-72]

■ **A.U. ద్వారా B.A.,/B.Com.,/B.Sc.,(All)** వన్ సిట్టింగ్ **(Disc.)**. ఏ విద్యార్హత లేకుండా B.A/ B.Com / B.Sc ఎంట్రన్స్. 100% పాస్ గ్యారంటీ కోచింగ్ అండ్ గైడెన్స్. M.A./M.Com/M.Sc **(All)** & **MBA** డైరెక్ట్ 10th & ఇంటర్ వన్‌సిట్టింగ్. గత 27సం॥లుగా 100% ఫలితాలు. మోడ్రన్, తాడేపల్లి గూడెం. : 98482 28758, 83097 36046. [P-26]

■ **ఛాలెంజ్! ప్రజ్ఞ లో చేరిన తర్వాత** ఇంగ్లీష్ మాట్లాడలేకపోతే మనీ వాపస్. ఆంధ్రాలో ఎక్కడాలేని విధంగా English Fluency ఆడియో & వీడియో ల్యాబ్ గణేష్‌చౌక్, Rjy - 95500 66894. 21-08-2017న న్యూ బ్యాచ్ ప్రారంభం. [R-236]

COMPUTER EDUCATION

■ **ఫొటోషాప్ నేర్పబడును:–** 60రోజుల్లో b/w to కలర్ ఫ్లెక్స్ & ఆల్బమ్ డిజైనింగ్ వర్క్ మొత్తం మీ ఇంటి వద్ద గాని, మా వద్ద గాని నేర్పబడును. సెల్: 81253 36368 [R-860101]

HOTEL MANAGEMENT COURSE

■ **మీరు 10th/ఇంటర్ పాస్ అయ్యారా! 100% జాబ్** గ్యారంటీ Diploma 6 Month's, PG Diploma 1 Year, BHM 3 Year's Batch ప్రారంభం. అతి తక్కువ ఫీజుతో MJS, NAD, VSP. Ph : 96761 00089, 96762 00089 [V- 596961]



■ **Wanted Teachers,** to teach L.K.G-V(E.M) all Subjects contact S.K.V.S.M. Model School, Cheediga, K.K.D. Ph : 9573101861 [R-840458]

■ **సౌది షాపింగ్‌మాల్ లెబర్,** వెయిటర్, ఎకౌటెంట్, లైట్ & హెవి డ్రైవర్. దుబాయ్ కంపెని లెబర్ 93941 33165, 94945 60315. Lic no: B0473/MUM/PAR/1000+/5/8502/2009 [R-840473]

■ **Deccan School** required teachers for LKG, UKG, and Upper Primary Classes Opp. GPT Mehar Nagar, Kakinada. Ph : 93968 99497 [R-840464]

■ **రాజమండ్రిలో ప్రముఖ** ఆఫీసునందు ఉద్యోగం చేయుటకు యువతులు (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం. (10 A.M. to 6.00 P.M) సంప్ర॥ 94408 51377 & 81436 24444 [R-228]

■ 7th, 10th, **ఇంటర్**, ITI, డిప్లమో చదివిన యువతీ యువకులకు మా SP BM Govt(R) సంస్థ నందు పర్మినెంట్ జాబ్స్ కలవు. Age: 17to 24, నో ఫీజు, రూంఫ్రీ. S: 5to25వేలు. Cont: 88864 93209. [R-840343]

■ **అర్జెంట్: ఆంధ్రాకర్రీస్, బిర్యాని మాస్టార్,** కిచెన్ స్టాఫ్ ప్రముఖ రెస్టారెంట్‌కు కావలెను. మంచి జీతం, భోజనం, రూమ్ కలదు. 7989237433/8867653159 [HA-984]

■ **Wated teachers to teach** VIII to X Class Physical Science, Biology, Maths, Physical Education REGENCY Public School, Yanam. Ph: 98661 97903. [R-840471]

■ **హాస్పటల్ నందు పనిచేయుటకు** నర్సులు (ANM, GNM, B.Sc.,నర్సింగ్), కాంపౌండర్స్, ఆయాలు, సెక్యూరిటీగార్డ్స్, డ్రైవర్స్ వెంటనే కావలెను. అనుభవం గలవార్కి ప్రాధాన్యత. Cont : నవీన్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్, AVA రోడ్, రాజమండ్రి. [R-840345]

మిగతా 11వ పేజీలో.....

ఫసలీ బీమా భరోసా ఏదీ?


ఖరీఫ్ వరిచేలు

- జూలై 31 నుంచి పనిచేయని డేటా ఎంట్రీ
- ప్రీమియం కట్టినా నష్టపోనున్న 1.50 లక్షల మంది రైతులు
- రేపే ఆఖరి రోజు

అమలాపురం : ఆరుగాలం కష్టించే రైతుకు సాగు భరోసా లేకుండా పోతోంది. ఖరీఫ్ సాగంటేనే జూదంగా మారింది. ఒక ఏడాది పంట పండితే.. మూడేళ్లు ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోవడం పరిపాటిగా మారింది. చంద్రబాబు పాలనలో పంట నష్టపరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) వారికి అందని ద్రాక్షగా మారింది. ఇక మిగిలింది ప్రధానమంత్రి ఫసలీ బీమా ఒక్కటే కొంతమేరకు ఆదుకుంటోంది. అయితే దానికి ఆన్‌లైన్ డేటా ఎంట్రీ పనిచేయకపోవడంతో జిల్లాలో 1.50 లక్షల మంది రైతులకు ఆ భరోసా కూడా లేకుండా పోయింది.

కారణమేదైతేనేం అన్నదాత దారుణంగా దెబ్బతింటున్నాడు. అటు ప్రకృతి, ఇటు ప్రభుత్వాలే కాదు.. సాంకేతికత కూడా వారిని దెబ్బతీయజూస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంటల బీమా పథకం అమలు కోసం ప్రీమియం చెల్లించినప్పటికీ ఆన్‌లైన్ ఎంట్రీ కాకపోవడంతో వారికి అది వర్తించని దుస్థితి నెలకొంది. సుమారు మూడు వారాలుగా ఈ సాంకేతిక సమస్య ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడం శోచనీయం.

రుణం తీసుకోని రైతులకు జూలై 30, రుణాలు తీసుకున్న రైతులకు ఆగస్టు 21వ తేదీ ప్రధాన మంత్రి ఫసలీ బీమా ప్రీమియం చెల్లింపునకు గడువుగా నిర్ధారించారు. రుణం తీసుకోని రైతులు బీమా చేయించుకోవడం చాలా తక్కువ. సహకార, వాణిజ్య బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న రైతులకు బ్యాంకులే పంటల బీమా చేయిస్తున్నాయి. వారి నుంచి దీనికోసం బ్యాంకులే ప్రీమియం వసూలు చేయడం, లేదా రుణంలో ఆ మొత్తం తగ్గించి ఇస్తున్నాయి. ఇలా సేకరించిన ప్రీమియాన్ని చెల్లించి పసలీ బీమా చేయించుకున్న రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో డేటా ఎంట్రీ పూర్తి చేయాలని ఇన్సూరెన్స్ కంపెనీ చెప్పింది. ఆన్‌లైన్ డేటా ఎంట్రీకి www.agriinsurence.gov.inలో లాగాన్ అయ్యి రైతుల వివరాలను నమోదు చేయాల్సి ఉంది. అయితే ఆప్రక్రియలో జూలై 31 నుంచి సర్వర్ పనిచేయడం లేదని సమాధానం వస్తోంది. దీంతో రైతులు పంటల బీమా చేయించుకున్న వివరాలు దీనిలో నమోదు కావడం లేదు. బీమా ప్రీమియం చెల్లింపు గడువును ప్రభుత్వం ఆగస్టు 21 (సోమవారం) చివరితేదీగా నిర్ణయించింది. సర్వర్ పనిచేయకపోవడంతో జిల్లాలో 35 శాతం మంది రైతులు ఫసలీ బీమా పొందలేకపోతున్నట్టే. అంటే ఆగస్టు ఒకటి తరువాత రుణం తీసుకున్న 1.50 లక్షల మంది వరకు రైతులు బీమాకు దూరం కానున్నారని అంచనా. వీరు ప్రీమియం చెల్లించినప్పటికీ ఒకవేళ ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోతే అటు పరిహారం అందక.. ఇటు బీమా వర్తించక నష్టపోవాల్సిందే.

గడువు పెంచాల్సిందే



ఫసలీ బీమా ప్రీమియం చెల్లింపు గడువును పెంచాల్సిందే. సర్వర్ పనిచేయకపోవడంతో వాణిజ్య, సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతుల వద్ద బ్యాంకులు ప్రీమియం మినహాయించుకున్నాయి. అంటే రైతులు తమ వాటా ప్రీమియం చెల్లించినట్టే. కానీ డేటా ఎంట్రీ కానందున వారు బీమా సౌకర్యం పొందలేకపోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని డేటా ఎంట్రీ గడువు పెంచాలి.

– జున్నూరి రామారావు (బాబి),
డి.రావులపాలెం సొసైటీ అధ్యక్షుడు. అల్లవరం

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

కాకినాడ సిటీ : నగర కార్పొరేషన్‌కు ఈ నెల 29వ తేదీన ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్, కార్పొరేషన్ ప్రత్యేకాధికారి కార్తికేయ మిశ్రా సూచించారు. రంగరాయవైద్య కళాశాల సమావేశ హాలులో శనివారం ఎన్నికల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పీఓలు, ఏపీఓలు, సిబ్బంది అందరూ ఎన్నికల ప్రక్రియలో ప్రతీ విషయాన్ని తు.చ. తప్పకుండా పాటించాలని కలెక్టర్ సూచించారు. అందరూ టీమ్ స్పిరిట్‌తో పనిచేయాలన్నారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, నియమావళిని పాటించనివారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ 29వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపును సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 8 గంటలకు చేపడతామన్నారు. ఈ ఎన్నికలకు 196 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారని, 169 పోలింగ్ స్టేషన్‌లు కార్పొరేషన్ భవనాల్లో, 17 పోలింగ్ స్టేషన్‌లు ప్రభుత్వ భవనాల్లో, 10 పోలింగ్ స్టేషన్లు ప్రైవేటు భవనాలలో ఏర్పాటు చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. 1,200 ఓటర్లు 127 పోలింగ్ స్టేషన్లలో ఉన్నారని, 1200 పైబడి ఓటర్లు 69 పోలింగ్ స్టేషన్లలో ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు రిజర్వుతో కలిపి 258మంది ప్రిసైడింగ్ అధికారులు, 296 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 826 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. ఎన్నికల సిబ్బందికి ఈ నెల 22వ తేదీన రెండో దఫా శిక్షణను రంగరాయ మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో నిర్వహిస్తామన్నారు. పోలింగ్ కోసం 400 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎం)లు సిద్ధం చేసినట్టు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజున ఓటరుకు ఫొటో ఓటర్ స్లిప్‌లను అందజేస్తారన్నారు. డీఆర్‌డీఏ పీడీ ఎస్.మల్లిబాబు పీఓలకు, ఏపీఓలకు ఎన్నికల ప్రక్రియపై శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ అనంతరం తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈవీఎంలు పనిచేసేవిధానం, వాటిపనితీరులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.అలీంబాషా, డిప్యూటీ కమిషనర్ రమేష్‌కుమార్, పీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.


ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కొత్తచట్టాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి



జిల్లా సీనియర్ ఏపీపీగా పదోన్నతి పొందిన శ్రీనివాసమూర్తిని సన్మానిస్తున్న ఏపీపీలు, న్యాయవాదులు

కాకినాడ లీగల్ : కొత్త చట్టాలను ఎప్పటికప్పుడు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఏపీపీలు) తెలుసుకోవాలని, అప్పుడే బాధితులకు న్యాయం చేయవచ్చునని డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. బార్ అసోసియేషన్‌హాలులో ఏపీపీలతో డీడీ దుర్గాప్రసాద్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎప్పటికప్పుడు చట్టాల్లో మార్పులు వస్తున్నాయని, వాటిని అవగాహన చేసుకుని కోర్టులో వాదన సమయంలో ప్రస్తావిస్తే మీ వాదనకు బలం చేకూరుతుందని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఏపీపీలు ప్రకాశరావు, సుధాకర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బచ్చు రాజేష్ పాల్గొన్నారు.


శనివారం నంద్యాల పట్టణంలో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న రాజమహేంద్రవరానికి చెందిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్ళపు శివరామసుబ్రహ్మణ్యం, చిత్రంలో జక్కంపూడి రాజా

12 మందిపై విద్యుత్ చోరీ కేసులు నమోదు

కోటగుమ్మం (రాజమహేంద్రవరం) : జిల్లాలో విద్యుత్ చౌర్యం చేస్తున్న, అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న 12 మందిపై ఆ శాఖాధికారులు కేసులు నమోదు చేశారు. ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వైఎస్ఎన్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో ఆ వివరాలను తెలియజేశారు. రాజమహేంద్రవరం డివిజన్‌లోని రాజానగరం మండలం, కాకినాడ డివిజన్‌లోని కాజులూరు మండలం, అమలాపురం డివిజన్‌లోని అమలాపురం మండలం, రామచంద్రపురం డివిజన్‌లోని మండపేట మండలాల్లో ఈ దాడులు నిర్వహించినట్టు ఆయన వివరించారు. విద్యుత్ చౌర్యం చేస్తున్న ఒకరిపై, గృహోపయోగ విద్యుత్‌ను వేరే అవసరాలకు వినియోగిస్తున్న 11 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. నలుగురు డీఈలు, 13 మంది ఏడీఈలు, 49 మంది ఏఈలు ఈ దాడుల్లో పాల్గొని 1586 విద్యుత్ సర్వీసులను తనిఖీ చేసినట్టు ఆయన తెలిపారు.

రాజమహేంద్రవరం డైరీ

రేపు బహుమతీ ప్రదానం

రాజమహేంద్రవరం కల్చరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూధర్మ ప్రచారపరిషత్ జిల్లా ధర్మప్రచారమండలి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ధర్మపరిచయం, ధర్మప్రవేశిక పరీక్షలలో ఉత్తీర్ణులకు సోమవారం సాయంత్రం 4 గంటలకు దానవాయిపేట, టీటీడీ కల్యాణమండపంలో బహుమతీ ప్రదానం జరుగుతుంది. ఈ మేరకు టీటీడీ ప్రోగ్రామ్ అసిస్టెంట్ ఓరుగంటి నరసింహయోగి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు 'చింత-నిశ్చింత' పుస్తకావిష్కరణ

రాజమహేంద్రవరం కల్చరల్ : క్రొవ్విడి పట్టాభి రామారావు రచించిన చింత–నిశ్చింత పుస్తకావిష్కరణ సభ ఆదివారం సాయంత్రం 5 గంటలకు కొంతమూరులోని విశ్వనాథం అచ్యుత రామయ్య కల్యాణ మండపంలో జరుగుతుంది. ఆదాయపు పన్ను ప్రిన్సిపల్ కమిషనర్ జీవీ గోపాలరావు, ఆదాయపు పన్ను శాఖ అధికారి ఓలేటి రామావతారం, బొమ్మూరు తెలుగు సాహిత్యపీఠం డీన్ ఆచార్య ఎండ్లూరి సుధాకర్, ప్రవచన రాజహంస డాక్టర్ ధూళిపాళ మహాదేవమణి పాల్గొంటారు.

నేడు ధూళిపాళ ప్రసంగం

తత్త్వదర్శిని సత్సంగం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6.15 గంటలకు వీరభద్రపురం సాధుస్త్రీలమఠంలో ప్రవచన రాజహంస డాక్టర్ ధూళిపాళ మహాదేవమణి శ్రావణమాస వైభవంపై ప్రసంగిస్తారు.

కేసుల దర్యాప్తులో ఫొటోలదే కీలక పాత్ర



ఫొటోగ్రఫీ దినోత్సవంలో పాల్గొన్న అర్బన్ ఎస్పీ రాజకుమారి



రక్తదానం చేస్తున్న ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ సభ్యులు

- అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి
- ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే

తాడితోట :

కేసుల దర్యాప్తులో ఫొటోలు, వీడియోలు ఎంతో ఉపయోగపడతాయని అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం సందర్భంగా వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాజమహేంద్రవరం జోన్ ఆధ్వర్యంలో శనివారం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అర్బన్ ఎస్పీ విచ్చేశారు. గౌతమీ నేత్రాలయం వారితో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగూరే, మొదటి వీడియోగ్రఫీ ఆవిష్కర్త జాన్‌లాంగ్ బర్డ్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నేత్ర వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వీడియోగ్రాఫర్స్ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో కంటిపరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.గిరి, అల్లు బాబీ, గౌతమీ నేత్రాలయం సీఏఓ సూర్యప్రకాష్, ముఖ్య కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి రత్నంగోపి, వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర, అబ్బాస్, కృష్ణ పాల్గొన్నారు.

గోదావరి ఫొటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో..

ది గోదావరి ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ రిలేటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ నారాయణ రావు, అసోసియేషన్ అధ్యక్షుడు కేతా శ్రీనివాస్, అల్లు బాబీ, వానపల్లి బాబీ, సిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



మట్టి వినాయక విగ్రహం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

కోటగుమ్మం : వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే వినియోగించాలని సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ సూచించారు. రాజమహేంద్రవరం నగరం, చుట్టు పక్కల గ్రామాల్లో 10 వేల మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న స్వాతి ప్రమోటర్స్ శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో వాటిని పంపిణీ చేసింది. స్థానిక ఏవీ అప్పారావు రోడ్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, లలితానగర్‌లో గుడా చైర్మన్ గన్ని కృష్ణ 1600 విగ్రహాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఆకుల మాట్లాడుతూ పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏటా స్వాతి ప్రమోటర్స్ చేస్తున్న మట్టి విగ్రహాల పంపిణీ సంస్కృతిని అభినందించారు. స్వాతి ప్రమోటర్స్ ప్రతినిధులు జి.రామారావు, పి.లక్ష్మీనారాయణ, రమేష్, కార్పొరేటర్లు మళ్ల నాగలక్ష్మి, చండీప్రియ, జీకే లక్ష్మి పాల్గొన్నారు.

ఎస్తేరు రాణి సేవలు చిరస్మరణీయం



ఎస్తేరు రాణికి నివాళులు అర్పిస్తున్న రౌతు సూర్యప్రకాశరావు

దానవాయిపేట : జియోన్ అంధుల పాఠశాల వ్యవస్థాపకురాలు ఎస్తేరు రాణి చేసిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. జియోన్ పాఠశాలలో శనివారం జరిగిన ఎస్తేరు రాణి సంతాప సభకు రౌతు సూర్యప్రకాశరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ జియోన్ ఆవరణలో ఎస్తేరురాణి విగ్రహాన్ని నెలకొల్పే బాధ్యతను స్వర్ణాంధ్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుబ్బల రాంబాబు తీసుకోవాలని కోరారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, గుబ్బల రాంబాబు, కట్ట సూర్యప్రకాశరావు తదితరులు ఎస్తేరురాణికి నివాళులు అర్పించారు. జాన్‌వెస్లీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు ఆనంద్ కుమార్ జైన్ గన్నెయ్య, పీతాల ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

ఆ రెండు పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి



లేఖ ప్రతులను ప్రదర్శిస్తున్న నాయకులు

దేవీచౌక్ : రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా, ఫిరాయింపులను యథేచ్ఛగా ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం, తెలంగాణ రాష్ట్రసమితి పార్టీల రిజిస్ట్రేషన్‌ను ఎన్నికల కమిషన్ వెంటనే రద్దు చేయాలని లోక్‌సత్తా పౌర నిఘావేదిక కన్వీనర్ ఎంవీ రాజగోపాల్ కోరారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధ్యతాయుతమైన స్పీకర్ పదవిలో ఉన్నవారు ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయకుండా ఏళ్ల తరబడి మౌనం వహిస్తున్నారన్నారు. ఎలక్షన్ కమిషన్ ఈ విషయంలో జోక్యం చేసుకుని రాజ్యాంగ విలువలను కాపాడాలన్నారు. ఎలక్షన్ కమిషన్‌కు పంపిన లేఖ ప్రతులను ఆయన ప్రదర్శించారు. సమావేశంలో జె.కాళేశ్వరరావు, డీఎస్ రాజేశ్వరరావు, జె.రవి, బీఎన్ వర్మ పాల్గొన్నారు.

'ఉపాధి' రికార్డుల పరిశీలన

రాజమహేంద్రవరం రూరల్ : ఉపాధి హామీ పథకం పనుల రికార్డులను శనివారం సాయంత్రం డ్వామా అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్యామల పరిశీలించారు. హుకుంపేట మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని రూరల్ మండల ఉపాధిహామీ కార్యాలయంలో గ్రామాల వారీగా రికార్డులను ఆమె తనిఖీ చేశారు.

ఇంత నిర్లక్ష్యమా...



స్థానిక ఆర్‌టీసీ బస్టాండ్ సమీపంలోని చందనగార్డెన్స్ ఎదురుగా మ్యాన్‌హోల్ నుంచి సిల్టును శనివారం ఉదయం తీశారు. అయితే మ్యాన్‌హోల్ మూతను తీసి మరలా పెట్టడం మరిచారు. వర్షం విపరీతంగా కురిసి ఆ ప్రాంతం మునిగితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. నగరపాలకసంస్థ సిబ్బంది నిర్లక్ష్యంపై వాహనచోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

– ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం సిటీ)

రైలు ఢీకొని వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం క్రైం : రైలు పట్టాలు దాటుతుండగా ట్రైన్ ఢీ కొన్న సంఘటనలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎం.రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం మధ్యాహ్నం 2.45 గంటల సమయంలో రాజమహేంద్రవరం గోదావరి రైల్వే స్టేషన్‌లో ఏసీ ఏపీ ఎక్స్‌ప్రెస్ వెళుతోంది. అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి రైల్వే పట్టాలు దాటుతున్నాడు. అతడిని రైలు వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి ఎడమ చేతిపై స్వాతి, వరలక్ష్మి అని తెలుగులో పచ్చబొట్టు ఉంది. అతడికి సుమారు 30 ఏళ్ల వయస్సు ఉంటుంది. ఒంటిపై బ్లూ కలర్ జీన్ ప్యాంట్ ఉంది. మృతుడి ఆచూకీ తెలిసిన వారు 98485 22163కు సమాచారం అందించాలని రైల్వే పోలీసులు కోరారు.

శాశ్వత అధ్యాపకులను నియమించాలి

కంబాలచెరువు : ఆర్ట్స్ కళాశాలలో శాశ్వత అధ్యాపకులను నియమించాలని మంత్రి కొల్లు రవీంద్రకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఆర్ట్స్ కళాశాలకు వచ్చిన ఆయనను ఎస్‌ఎఫ్‌ఐ బృందం కలిసింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.పవన్ మాట్లాడుతూ గత ఏడాదినుంచి కళాశాలలో 32 మంది సీనియర్ అధ్యాపకులు బదిలీ అయి వెళ్లారని కాని వారి స్థానాల్లో నలుగురు మాత్రమే వచ్చారన్నారు. కార్యక్రమంలో శివనాగు, మౌళి, గణేష్ పాల్గొన్నారు

లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
1) గుర్రం 2) ఆవు
3) ఏనుగు 4) మేక

2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
1) విప్రవినోదులు
2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
4) రత్నిన్‌లు

3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
1) తాడిపత్రి (అనంతపురం)
2) ఒంటిమిట్ట (కడప)
3) గూడూరు (నెల్లూరు)
4) పానగల్లు (నల్లగొండ)

4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
1) శతపథ బ్రాహ్మణం
2) ఐతరేయ బ్రాహ్మణం
3) ఛాందోగ్య ఉపనిషత్తు
4) జైమినీయ ఉపనిషత్తు

5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
3) విరూపాక్షాలయం (హంపి)
4) వీరభద్రాలయం (లేపాక్షి)

6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు

7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
1) బాబర్ 2) హుమాయూన్
3) అక్బర్ 4) జహంగీర్

8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
1) అగ్ని 2) ఇంద్రుడు
3) వరుణుడు 4) బ్రహ్మ

9. ఉర్దూ ఆది కవి ఎవరు?
1) ఫిరదౌసి 2) అమీర్ ఖుస్రూ
3) జియావుద్దీన్ బరౌని
4) ఖాఫీఖాన్

10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
1) కోకిల 2) జింక
3) గుర్రం 4) నెమలి

11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
1) ఆక్యుపంక్చర్
2) అల్లోపతి 3) హోమియోపతి
4) యునాని

12. కింది వాటిలో సరైన జత ఏది?
1) సంగీత రత్నాకరం - శార్ఙ్గదేవుడు
2) మాన్‌సింగ్ - మనకుతుబల
3) మానస కవి - రాగతరంగిణి
4) పైవన్నీ సరైనవే

13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
1) జహంగీర్, మెహరున్నీసా
2) హుమాయూన్, హమీదాబేగం
3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
4) బాజ్ బహదూర్, రూపమతి

14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
1) అవంతి 2) అంగ
3) కాశీ 4) కాంభోజ

15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
1) ఠుమ్రీ 2) యక్షగానం
3) కవాలీ 4) జావళీ

16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
1) మథుర 2) వారణాసి
3) తిరుపతి 4) ఉజ్జయిని

17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
1) కార్నేలియా సోరాబ్జీ
2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
4) సుధారఘునాథన్

18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
1) నెల్లూరు
2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
4) దురాజ్‌పల్లి

19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
1) సముద్రగుప్తుడు
2) కౌటిల్యుడు 3) కాళిదాసు
4) విశాఖదత్తుడు

20. కింది వాటిలో సరైన జత ఏది?
1) మల్లిమస్తాన్ బాబు - పర్వతారోహకుడు
2) దూబగుంట రోశమ్మ - సారా వ్యతిరేక ఉద్యమం
3) కె. విశ్వనాథ్ - చలనచిత్ర రంగం
4) పైవన్నీ సరైనవే

21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
1) నర్మద 2) గోమతి
3) సరయు 4) తపతి

22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
1) హరియాణా
2) రాజస్థాన్ 3) బిహార్
4) గుజరాత్

23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
1) అలెగ్జాండర్
2) నియార్కస్ 3) ఏరియన్
4) సెల్యూకస్ నికేటర్

24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
3) కాళేశ్వరం 4) ఆలేరు

25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
3) కోతి 4) మేక

26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్య పాలన చేసిన వారెవరు?
1) మొదటి బుక్కరాయలు
2) శ్రీకృష్ణ దేవరాయలు
3) రెండో దేవరాయలు
4) సాళువ నరసింహరాయలు



27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) జైపూర్ (రాజస్థాన్)
2) పోచంపల్లి (తెలంగాణ)
3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
4) హుబ్లీ (కర్ణాటక)

28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
1) పుండరీకాక్షుడు
2) యమునాచార్యులు
3) రామమిత్రుడు 4) నాథముని

29. కింది వాటిలో సరైన జత ఏది?
1) మొదటి నరసింహదేవుడు - కోణార్క్ సూర్య దేవాలయం
2) షేక్ చినమౌలానా - నాదస్వరం
3) సారంగదేవుడు - సంగీత రత్నాకరం
4) పైవన్నీ సరైనవే

30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
1) ఫ్రెంచ్ 2) రష్యన్
3) జపనీస్ 4) జర్మన్

31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) కూర్గ్ 2) ముల్తాన్
3) రామేశ్వరం 4) శ్రీనగర్

32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
1) బింబిసారుడు
2) బిందుసారుడు 3) అజాత శత్రువు
4) ఉదయనుడు

33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
3) రామానందుడు 4) నింబార్కుడు

34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
1) పుష్కర్ 2) జైపూర్
3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్

35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
1) చామరసు
2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
4) కుమార వ్యాసుడు

36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
1) ఫెరిస్తా 2) ఇబన్ బతూతా
3) అల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) తిగావా - విష్ణు దేవాలయం
2) శ్రావణ బెళగొళ - బాహుబలి విగ్రహం
3) మహాబలిపురం - పంచ పాండవ రథాలు
4) పైవన్నీ సరైనవే

38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
1) వైద్యం 2) సంగీతం
3) సాంకేతికం 4) నృత్యం

39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
1) సుందరంగా రాయడం
2) శాసనాల అధ్యయనం
3) ప్రాచీన లిపి అధ్యయనం
4) నాణేల అధ్యయనం

40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
1) సూరత్ (గుజరాత్)
2) భాగల్పూర్ (బిహార్)
3) తంజావూరు (తమిళనాడు)
4) భువనేశ్వర్ (ఒడిశా)

41. 'నలంద' అంటే..?
1) అమృతాన్నిచ్చేది
2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
4) అజ్ఞానాన్ని అణిచివేసేది

42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
1) బింబిసారుడు
2) మహా పద్మనందుడు
3) చంద్రగుప్త మౌర్యుడు
4) పురుషోత్తముడు

43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) సంతూర్
2) వయోలిన్ 3) షెహనాయ్
4) తబలా

44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
1) కైకాల సత్యనారాయణ
2) అమితాబ్ బచ్చన్
3) రేలంగి వెంకట్రామయ్య
4) కొంగర జగ్గయ్య

45. సరైన జత ఏది?
1) బైశాఖి - పంజాబ్
2) ఓనం - కేరళ
3) దాండియారాస్ - గుజరాత్
4) పైవన్నీ సరైనవే

46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
1) శ్రీనగర్ 2) బెంగళూరు
3) కటక్ 4) లక్నో

47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
1) కపిలుడు 2) బాదరాయణుడు
3) జైమిని 4) గౌతముడు

48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
1) సత్యం, శివం, సుందరం
2) మీ జీవితం ఆనంద భరితం
3) మీ సౌధం, ఆకాశంలో
4) మీరే మా ప్రపంచం

49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
1) గులాబీ ఆకు
2) వేప ఆకు 3) మామిడి ఆకు
4) రావి ఆకు

50. అశ్వమేథ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
1) గోమత్ 2) చరమ
3) దర్విక 4) అధివన

51. దోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
1) భరతనాట్యం
2) కూచిపూడి 3) కథక్
4) ఒడిస్సీ

52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
1) పూష 2) ఇంద్ర
3) వరుణ 4) సోముడు

53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్

54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
1) ఫ్రాన్సిస్ జేవియర్
2) సెయింట్ థామస్
3) ఇగ్నేషియేస్ లయోలా
4) మార్టిన్ లూథర్

55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
1) సారానాథ్ స్తూపం
2) దశావతార దేవాలయం
3) పాటలీపుత్రం
4) నలంద విశ్వవిద్యాలయం

56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
1) వశిష్ఠుడు 2) భరద్వాజ
3) వామదేవుడు 4) అత్రి

57. ఎన్టీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
1) నెమలి 2) చిలుక
3) పావురం 4) హంస

58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
1) వీణ 2) సరోద్
3) నాదస్వరం 4) తబలా

59. కింది వాటిలో సరైన జత ఏది?
1) గోల్‌గుంబజ్ - బీజాపూర్
2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం - కోల్‌కతా
3) పొగాకు పరిశోధన కేంద్రం - రాజమండ్రి
4) పైవన్నీ సరైనవే

60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం' ఏది?
1) చిదంబర స్టేడియం
2) చిన్నస్వామి స్టేడియం
3) వాంఖడే స్టేడియం
4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 1	5) 3
6) 4	7) 2	8) 1	9) 2	10) 2
11) 4	12) 4	13) 4	14) 1	15) 3
16) 2	17) 3	18) 1	19) 2	20) 4
21) 3	22) 1	23) 4	24) 2	25) 2
26) 3	27) 4	28) 4	29) 4	30) 3
31) 2	32) 3	33) 2	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 4	40) 2
41) 2	42) 1	43) 3	44) 4	45) 4
46) 2	47) 1	48) 3	49) 4	50) 3
51) 4	52) 1	53) 1	54) 2	55) 3
56) 4	57) 4	58) 2	59) 4	60) 4

At what time will they meet?



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?

1. $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

2. (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

3. $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

4. $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

5. (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.

Production of kid's garments by six major Companies (in tonnes)

Month/ Companies	A	B	C	D	E	F
Jan	169	140	120	310	180	137
Feb	177	140	122	318	179	162
Mar	188	135	130	320	160	173
April	187	146	130	326	167	180
May	185	145	128	327	150	178

6. In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

7. Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

8. In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March




IBPS RRB Special
Quantitative Aptitude

b) March, April
c) April, May
d) January, February
e) None of these

9. In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

10. What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.



11. In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

12. What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

13. Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

14. What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

15. What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

16. What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

17. What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

18. What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

19. What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

20. What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

21. Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

Key & Solutions

1. $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

2. $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
156 + ? + 26 = 252
? = 70 ***Ans: d***

3. $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$ ***Ans: a***

4. $\frac{6^4}{36^4} \times (3^3 \times 2^3)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore\ ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

5. $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
8 × 86 = ? + 181
688 = 181 + ?
$? = 507 \cong 505$ ***Ans: b***

6. In April:
$= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

7. For Only 'D' continuous increment available. ***Ans: c***

8. In January & February, kid's garments production is equal. ***Ans: d***

9. Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173
= 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

10. $\text{Required } \% = \frac{180 - 160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

11. In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250 ***Ans: c***


12. $\text{Req.}\% = \frac{350 - 100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

13. $\text{Req.}\% = \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
$\cong 32\%$ ***Ans: a***

14. Required average
$= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

15. Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

16. Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$



No. of students who only like milk = 191 ***Ans: d***


17. Students who only like tea and cold drink = 5 ***Ans: a***

18. Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***

19. Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***


20. Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

21.



Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
$\text{time} = \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3} \text{ hours}$
= 20 min
∴ They meet at 10:20 a.m. ***Ans: c***

దారి చూపండి



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.

E	T	I	C	H	D	A	B
A	L	S	A	T	O	R	I
B	E	E	T	I	G	E	R
H	S	A	P	T	L	M	A
D	O	L	I	H	O	C	B
U	F	R	G	U	A	R	B
C	L	O	S	M	S	N	I
K	U	E	N	E	P	I	T



కనుక్కోండి

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.



గుర్తించండి

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

నాన్నా చెప్పవా?

సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరివూణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్లకన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

మీకు తెలుసా?


ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



జీవ




పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



అంకెలు కలపండి.. రంగులు వేయండి



నేడు వీరేశ్వరునికి లక్ష రుద్రాక్షార్చన

ఐ.పోలవరం (ముమ్మిడివరం) : నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల వీరేశ్వరునికి శ్రావణమాసం మాసశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం లక్ష రుద్రాక్షార్చన వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం కాశి నుంచి తెచ్చిన రుద్రాక్షలకు స్థానికంగా ఉన్న వృద్ధగౌతమీ గోదావరిలో పండితులు సంప్రోక్షణ చేస్తారు. పవిత్ర గోదావరి జలంతో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష సంఖ్యాక రుద్రాక్షలతో స్వామికి అభిషేకం, భద్రకాళి అమ్మవారికి కుంకుమపూజలు జరగనున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ జంపన భీమరాజు, ఈఓ వై.సత్యనారాయణ తెలిపారు. ఈ పూజ టికెట్టు తీసుకొన్న భక్తులకు రుద్రాక్షలు ప్రసాదంగా ఇస్తామన్నారు.



కాశీ నుంచి తెచ్చి రుద్రాక్షలు

నేడు కూచిపూడి, కథక్‌ల జుగల్‌బందీ ప్రదర్శన

విలేకరుల సమావేశంలో నిర్వాహకుడు గోరుగంతు నారాయణ

రాజమహేంద్రవరం కల్చరల్ : దక్షిణభారత దేశపు కూచిపూడి, ఉత్తరభారత కథక్ మేలుకలయికగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీవేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో జుగల్‌బందీ ప్రదర్శన జరుగుతుందని రాధాకృష్ణ కళాక్షేత్ర వ్యవస్థాపకుడు గోరుగంతు బదరీ నారాయణ తెలిపారు. సరస్వతీఘాట్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన ప్రఖ్యాత కథక్ కళాకారుడు శోరాభ్ చౌహాన్ కథక్ నృత్యాన్ని, రాధాకృష్ణ కళాక్షేత్ర విద్యార్థిని లక్ష్మీదీపిక కూచిపూడి నృత్యాన్ని ఒకే వేదికపై అభినయిస్తారని తెలిపారు. నృత్యచరిత్రలో ఇది తొలి ప్రయోగమని ఆయన అన్నారు. మునిసిపల్ కమిషనర్ విజయరామరాజు, రాష్ట్ర ఆస్థాన శిల్పి రాజకుమార్ ఉడయార్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు. విలేకరుల సమావేశంలో గోరుగంతు లక్ష్మీదీపిక, శోరాభ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ కళాక్షేత్ర వ్యవస్థాపకుడు గోరుగంతు బదరీ నారాయణ

'అస్సాంలో 'క్షత్రియ' నాట్యం, ఆంధ్రలో కూచిపూడి, కేరళలో కథాకళి, మణిపూర్‌లో మణిపురి, తమిళనాడులో భరతనాట్యం ప్రసిద్ధి చెందాయి, అన్నిటి సమాహారంగా ఆదివారం జుగల్‌బందీ ప్రదర్శన ఉంటుంది.. అని నిర్వాహకుడు బదరీనారాయణ తెలిపారు. ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ ఒక ప్రాంతం కళారూపాలను, ప్రక్రియలను మరో ప్రాంతంవారికి తెలియజేయడానికే జుగల్‌బందీ

నాట్యచరిత్రలో తొలిసారిగా...

ప్రక్రియ ఆవిర్భవించిందన్నారు. జుగల్‌బందీ ఇప్పటి వరకు గాత్రం, వాయిద్యాలకే పరిమితమైందని, అయితే దేశంలోనే తొలిసారిగా రాధాకృష్ణ కళాక్షేత్ర ఆధ్వర్యంలో తెలుగు వారి సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో నృత్యరూపంలో జుగల్‌బందీ ప్రదర్శిస్తారని అన్నారు. సనాతన ధర్మవైభవాన్ని చాటి చెప్పడమే లక్ష్యంగా నృత్యరూపకాలను రూపొందించి, ప్రదర్శిస్తున్నామని పేర్కొన్నారు.

భరతముని నాట్యశాస్త్రమే నేటికీ ప్రామాణికం

రాజమహేంద్రవరం కల్చరల్ : సుమారు ఐదు వేల సంవత్సరాలకు మునుపే భరత ముని నాట్యశాస్త్రంపై రచించిన గ్రంథమే నేటికీ ప్రమాణమని హిమాచల్‌ప్రదేశ్, సిమ్లా నుంచి వచ్చిన కథక్ నాట్యకళాకారుడు శోరాభ్ చౌహాన్ పేర్కొన్నారు. నగరంలో ఆదివారం జరగనున్న జుగల్‌బందీ ప్రదర్శనలో పాల్గొనడానికి నగరానికి వచ్చిన సందర్భంగా ఆయన శనివారం సాక్షితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...



కథక్ కళాకారుడు శోరాభ్‌చౌహాన్

సాక్షి ఇంటర్వ్యూ

నేడు నాట్యానికి ఎంతో గుర్తింపు..

తొమ్మిది రకాల నాట్య సంప్రదాయాలు మనకు ఉన్నాయి.. కథక్, భరత నాట్యం, కూచిపూడి, ఒడిశా, క్షత్రియ, మణిపురి, కథాకళి, ఛావ్. మోహినీఅట్టం. ఈ సంప్రదాయాలు అన్నిటికీ మూలం భరతముని రచించిన నాట్యశాస్త్రమే. దక్షిణాదిన మృదంగం, ఉత్తరభారతాన తబలా ప్రధానమైన సంగీత వాయిద్యాలు. ముస్లింపాలనలో కొందరు రాజులు నాట్యశాస్త్రాన్ని అత్యంత హీనంగా చూశారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదు.

13వేల ప్రదర్శనలు..

నా పదకొండో ఏట నుంచి నాట్యం నేర్చుకున్నాను. ఇప్పటి వరకు సుమారు 13 వేల ప్రదర్శనలు ఇచ్చాను. పంజాబీ నా మాతృభాష. భారతప్రభుత్వం నుంచి 2010లో స్వామి వివేకానంద జాతీయ పురస్కారం, నృత్య ఆచార్య, కళావైభవ్ తదితర పురస్కారాలను అందుకున్నాను.

గోదావరిని చూశా...

నేను ఈ నగరానికి రావడం ఇదే తొలిసారి. గోదావరిని చూడడం ఎంతో ఆనందంగా ఉంది.

రామలీలాలో స్త్రీ వేషం వేశా...

మా ఇంట్లో ఎవరూ నాట్యం నేర్చుకోలేదు. నేను ప్రతిఘటనల నడుమ నేర్చుకున్నాను. నాట్యం చేస్తే తప్పేమిటని పెద్దలతో వాదించేవాడిని. రామలీల కార్యక్రమంలో స్త్రీవేషంలో నాట్యం చేశాను.

గానం నా ప్రాణం

ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు నాగూర్‌బాబు (మనో)



కొత్తపేట : 'నాకు గానం ప్రాణం.. అందరి మనసుల్లో మంచి స్థానం పొందడమే లక్ష్యం'మని సినీ నేపథ్య గాయకుడు నాగూర్‌బాబు(మనో) అన్నారు. శనిత్రయోదశి పర్వదినం సందర్భంగా కొత్తపేట మండలం మందపల్లిలో ఉమా మందేశ్వర (శనీశ్వర) స్వామిని సతీ సమేతంగా శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు.

☛ మనో గారూ..మీరు ముస్లిం కదా.. హిందూ ఆలయానికి వచ్చి పూజలు అభిషేకాలు జరిపించారు?

▶ పేరుకు ముస్లిం సాంప్రదాయ కుటింబీకులమైనా అన్ని మతాలను గౌరవిస్తాం. రంజాన్, దీపావళి, క్రిస్మస్ జరుపుకుంటాం. అలాగే ఈ శనీశ్వర క్షేత్రాన్ని దర్శించుకోవాలని అనుకుంటూ ఇన్నాళ్ళకు రాగలిగాము.

☛ మీరు సినీ రంగంలోకి ఎలా వచ్చారు?

▶ అన్నయ్య సంగీత దర్శకులు చక్రవర్తి దగ్గరకు తీసుకువెళ్లారు. ఆయన వద్దే నేపథ్య గానంలో మెళకువలు నేర్చుకున్నాను.

☛ మీ పేరు మనోగా ఎందుకు మార్చుకున్నారు?

▶ ఇళయరాజా మనోగా మార్చారు.

☛ గాయకునిగా మీ మొదటి పాట?

▶ 1984లో మురళీమోహన్ హీరోగా జయభేరి బ్యానర్‌పై నిర్మించిన 'కర్పూరదీపం' సినిమాలో పాడాను. రజనీకాంత్ తెలుగు చిత్రాలకు గాత్రదానం చేసి ఆయన ప్రశంసలు పొందాను.

☛ ఎన్ని బాషల్లో పాటలు పాడారు?ఎక్కువగా ఏ భాషల్లో పాడుతున్నారు?

▶ 13 భాషల్లో పాడుతున్నాను. ప్రధానంగా తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం, హిందీ, బెంగాలి భాషల్లో రెగ్యులర్‌గా పాడుతున్నాను.

దీపిక కూచిపూడి అరంగేట్రం

రాజమహేంద్రవరం కల్చరల్ : కళాకారుల ప్రతిభ ప్రదర్శించడానికి మనం వేదికను ఇవ్వగలిగినప్పుడే వారిలోని ప్రతిభను లోకానికి అందించవచ్చునని ధవళేశ్వరానికి చెందిన రాధాకృష్ణ కళాక్షేత్ర వ్యవస్థాపకుడు గోరుగంతు బదరీ నారాయణ అన్నారు. రాధాకృష్ణ కళాక్షేత్ర ఆధ్వర్యంలో కొల్లి దీపిక శనివారం ఆనం కళాకేంద్రం మేడపై గల గంథం నాగసుబ్రహ్మణ్యం కళావేదికపై కూచిపూడి అరంగేట్రానికి శుభారంభం పలికింది. ముందుగా గురువు గోరుగంతు నారాయణకు పాదపూజ చేసింది. గణపతి తాళం, మండూక శబ్దం, మరకతమణి తరంగం, పలుకు తేనెల తల్లి, ధనశ్రీతిల్లానా, శివస్తుతి, ముజ్జగమ్ములనేలు కీర్తనలకు చక్కని నృత్యాభినయనం ప్రదర్శించింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కథక్ నృత్య కళాకారుడు శోరాభ్ చౌహాన్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.విజయదుర్గ, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ జీఎస్ నాగరాజు తదితరులు కొల్లి దీపికను అభినందించి జ్ఞాపికతో సత్కరించారు. అడ్డాల నాగేశ్వరరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. పెద్ద సంఖ్యలో కళాభిమానులు హాజరయ్యారు.



దీపిక అభినయం

సినిమాలపై ఆసక్తితోనే దర్శకుడినయ్యా..

- కమర్షియల్ దర్శకుడిగా రాణించాలనుంది
- వర్ధమాన దర్శకుడు వైకుంఠలవ్య



రాయవరం (మండపేట) : సినిమాలపై ఉన్న ఆసక్తితోనే డిగ్రీ పూర్తికాగానే హైదరాబాద్‌కు చేరుకున్నా. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి దర్శకత్వ బాధ్యతలు చేపట్టి రెండు భాషల్లో మూడు సినిమాలకు దర్శకత్వం వహించాను. కమర్షియల్ దర్శకుడిగా రాణించడమే తన ధ్యేయమంటున్నారు శ్రీకాకుళంకు చెందిన వైకుంఠలవ్య. ప్రస్తుతం నూతనంగా నిర్మిస్తున్న సినిమాకు లొకేషన్స్ చూసేందుకు రాయవరం మండలం పసలపూడి వచ్చిన సందర్భంగా తను దర్శకుడిగా మారిన వైనాన్ని వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

పాతపట్నం నుంచి వచ్చా..

శ్రీకాకుళం జిల్లా పాతపట్నంకు చెందిన నేను డిగ్రీ వరకు అక్కడే చదివాను. సినిమాలపై ఉన్న ఆసక్తితో 2000 సంవత్సరంలో హైదరాబాద్‌కు వెళ్లాను. కృష్ణవంశీ వద్ద అసిస్టెంట్ డైరెక్టరుగా పని చేశాను. నిన్నేపెళ్లాడుతా, ప్రియరాగాలు, నిధి చిత్రాలకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా వ్యవహరించి దర్శకత్వంలో మెళకువలు నేర్చుకున్నాను. ధృవతారలు, కలిసిన మనసులు తదితర ఎనిమిది టీవీ సీరియల్స్‌కు దర్శకునిగా పని చేశాను.

మూడు చిత్రాలకు...

బాలాదిత్య హీరోగా తొలిసారి 'జాజిమల్లి' సినిమాకు దర్శకత్వం వహించాను. అలాగే కన్నడంలో 'మొండ' సినిమాతో పాటు తెలుగులో మూడో చిత్రంగా నందు, సిద్ధ, శ్రీరాజ్ హీరోలుగా '3ఇడియట్స్' సినిమాకు దర్శకత్వం వహించాను. ఈ సినిమాలో సుమన్, చంద్రమోహన్, కాశీవిశ్వనాథ్ తదితరులు నటించారు. ఈ సినిమా తొలికాపీ వచ్చింది. త్వరలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నాము.

పరువు హత్యల నేపథ్యంలో..


పరువు హత్యల నేపథ్యంలో కోనసీమ బ్యాక్‌గ్రౌండ్‌లో కొత్త సినిమా రూపొందిస్తున్నాం. మాధవ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈ సినిమా పూర్తిగా నూతన నటీనటులతో జిల్లాలోనే పూర్తిగా చిత్రీకరిస్తున్నాం. రెగ్యులర్ షూటింగ్ వచ్చే నెల 2,3 తేదీల్లో ప్రారంభిస్తాం. ఈ సినిమాకు నవనీత్‌చంద్ర మ్యూజిక్ డైరెక్టరుగా, సురేష్ గంగుల కెమెరామెన్‌గా, నిర్మాతగా సామర్లకోటకు చెందిన శ్రీనివాస్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. ఆరోగ్యంపై దాడి చేస్తుంది. ఆస్పత్రుల చుట్టూ తిరిగేలా చేస్తుంది. జేబులను గుల్ల చేస్తుంది. ఇదంతా ఎవరి గురించి అనుకుంటున్నారా..మన రక్తం పీల్చే దోమలే. మహా అయితే 20 రోజులు మాత్రమే బతికే చిన్న పాటి కీటకం. జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని, బడ్జెట్‌ను పీల్చి పిప్పి చేస్తుంది.

- రాయవరం, కపిలేశ్వరపురం (మండపేట) :

దోమల ముఠా...

- వణుకు పుట్టిస్తున్న మశకాలు
- నిర్మూలనకు ఏటా రూ.309.09 కోట్ల భారం
- నేడు ప్రపంచ దోమల నివారణ దినం




రూ.కోట్లు సఫా

జిల్లాలో దోమలు విజృంభిస్తున్నాయి. మలేరియా, టైఫాయిడ్, డెంగీ జ్వరాలను వ్యాప్తి చేస్తూ..నిత్యం వేలాది మంది ఆస్పత్రుల పాలయ్యేలా చేస్తున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఏటా అవి పెరుగుతూనే ఉన్నాయి. జిల్లా ప్రజలు తమ బడ్జెట్‌లో ఏటా కోట్లాది రూపాయల్ని మింగేస్తున్నాయి. ఈ నెల 20న ప్రపంచ దోమల దినం నేపథ్యంలో జిల్లాలో వాటి వల్ల ఎంత నష్టం జరుగుతుంది..ఎంత ఖర్చు చేస్తున్నారు..తదితర వివరాలతో 'సాక్షి' అందిస్తున్న కథనం.

ప్రపంచ దేశాలను సైతం..

'500 మిల్లీగ్రాముల బరువు కూడా లేని దోమ ప్రపంచంలోని అగ్రరాజ్యాలను కూడా వణికిస్తోంది. ప్రపంచానికి పెద్దన్న అమెరికా జికా వైరస్‌ను వ్యాప్తి చేసే దోమకాటును కాచుకోవడం ఎలా అని మల్లగుల్లాలు పడుతోంది. ప్రపంచ దేశాలకు అన్నింటా సవాలు విసిరే చైనాకు ఏడీస్ ఈజిప్ట్ సవాలు విసురుతోంది. భూతల స్వర్గం అని పిలిచే ఫ్రాన్స్‌లో టైగర్ దోమలు భయపెడుతున్నాయి. అగ్రదేశాల్లో ఒకటైన బ్రిటన్‌కు కూడా దోమల బాధ తప్పడం లేదు.

దోమల దినంగా...ఎందుకంటే..



రొనాల్డ్ రాస్

ప్రపంచానికి కామన్ శత్రువుగా మారిన దోమ ఆటలు కట్టించడానికి సర్ రోనాల్డ్ రాస్ శతాబ్దం క్రితమే రంగంలోకి దిగారు. 1897లో ఆయన దోమల ద్వారానే మలేరియా జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని నిర్ధారించారు. ఈ పరిశోధనలకు గానూ ఆయనకు నోబెల్ బహుమతి కూడా వచ్చింది. లండన్ స్కూల్ ఆఫ్ హైజెనిక్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆగస్టు 20వ తేదీని అంతర్జాతీయ దోమల నివారణ దినంగా ప్రకటించింది.

ఇదీ ఇంటింటా దోమల ఖర్చు...

పట్టణాలు, పల్లెలనే తేడా లేకుండా దోమలు ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నాయి. జిల్లాలో జనాభా 51 లక్షల 51 వేలకు పైగా ఉన్నారు. కుటుంబాల సంఖ్యను గణిస్తే 12.87 లక్షల కుటుంబాలుగా లెక్క తేలింది. వీటి నివారణకు ఒక్కో కుటుంబం సగటున నెలకు రూ.200 వంతున జిల్లా ప్రజలు నెలకు రూ.25,75,77,400 వెచ్చిస్తున్నారు. బ్యాట్‌లు, మస్కిటో రిపెల్లెంట్లు, దోమ తెరలు వంటి వాటి కోసం ఏటా 309.09 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారు.

దోమల ట్యాక్స్ కూడా..

జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి దోమల నియంత్రణ బడ్జెట్‌పై అదనపు భారం పడుతోంది. ఓ వైపు పారిశుద్ధ్య పన్ను కింద పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఇళ్ల యజమానులు పన్నులు చెల్లిస్తూనే ఉన్నారు. దోమల నివారణకు వినియోగించే లిక్విడ్స్, రిపెల్లెంట్స్ వంటి వాటిపై జీఎస్టీ విధించడంతో ఆ పన్ను భారాన్ని కూడా ప్రజలు మోయాల్సి వస్తున్నది.

ఈ చిట్కాలు పాటిస్తే..

దోమలు కుడితే ఎంతటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలుతాయో అందరికీ తెలిసిందే. టైఫాయిడ్, మలేరియా, డెంగీ వంటి జ్వరాలకు దోమలే కారణం. మన ఇళ్లలో సాధారణంగా వాడే కాయిల్స్, మస్కిటో రిపెల్లెంట్స్ కొందరికి పడవు. శ్వాసకోశ సమస్యలను తెచ్చి పెడతాయి. అలాంటి సందర్భాల్లో సహజ పద్ధతులు పాటిస్తే దోమల నుంచి దూరంగా ఉండవచ్చు. అదెలా అంటే...



వేపనూనె దోమలను తరిమి కొట్టడంలో సమర్ధవంతంగా పనిచేస్తుంది. దీని వాసనను దోమలు భరించలేవు. వేప, కొబ్బరి నూనెలను సమాన భాగాలుగా తీసుకుని బయటకు కనిపించే శరీర భాగాలపై రాసుకుంటే దోమలు దరి చేరవు.



ఇళ్లలోకి దోమలు ప్రవేశించే కిటికీల వంటి ద్వారాల వద్ద తులసి మొక్కలను పెంచాలి. ఇవి దోమలను దూరం చేస్తాయి. దోమలు వృద్ధి చెందకుండా చూస్తాయి.

లెమన్ ఆయిల్(నిమ్మ నూనె), యూకలిప్టస్ ఆయిల్ మిశ్రమం దోమలను తరిమి కొడుతుంది. ఇది సహజ సిద్ధమైన యాంటీ సెప్టిక్‌గానే కాకుండా ఇన్‌సెక్ట్ రిపెల్లెంట్‌గానూ పనిచేస్తుంది. రెండింటినీ సమభాగాల్లో కలిపి శరీరంపై రాస్తే దోమలు దరిచేరవు. ఇళ్లలోని దోమలను చంపడంలో కర్పూరం మెరుగ్గా పనిచేస్తుంది. ఇతర అన్ని పదార్థాల కంటే అధికంగా మస్కిటో రిపెల్లెంట్ గుణాలు ఇందులో ఉన్నాయి. బయటి నుంచి వచ్చే అన్ని ఖాళీ ప్రదేశాలను మూసిన తర్వాత కర్పూరాన్ని వెలిగిస్తే దాని నుంచి వచ్చే పొగకు దోమలు మాయమవుతాయి. అలాగే వెల్లుల్లి వాసన కూడా దోమలను దూరంగా ఉంచుతుంది.



అధికారిక లెక్కల ప్రకారం మలేరియా, డెంగీ కేసుల వివరాలు ఇలా ఉన్నాయి..

	డెంగీ	మలేరియా
2015	54	4322
2016	216	4927
2017	22	2017

అనధికారికంగా మరిన్ని కేసులు నమోదైనట్లు సమాచారం. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన కేసుల్లో చాలా వరకు వీటిలో నమోదు కానట్లు సమాచారం.

'చెత్త'శుద్ధి లేనందువల్లే..

ప్రధాన కారణం క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య పరిస్థితులు. జిల్లాలోని 12 పట్టణాలకు గానూ 555 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుండగా కేవలం 393 మెట్రిక్ టన్నుల చెత్తను మాత్రమే జనావాసాల నుంచి బయటకు తరలించగలుగుతున్నారు. నగరమైన కాకినాడలో రోజుకు 173 టన్నుల చెత్తకు గానూ 140 టన్నులను, రాజమహేంద్రవరంలో 190 మెట్రిక్ టన్నుల చెత్తకు గానూ 84 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించే సామర్థ్యం మాత్రమే ఉంది.



అంగరలో రహదారిపైకి పొర్లుతున్న మురుగునీరు

మరణాలు తగ్గుముఖం



మూడేళ్లుగా జిల్లాలో మలేరియా, డెంగీ మరణాలు నమోదు కాలేదు. మలేరియా నిర్మూలనకు ఏజెన్సీలో అక్టోబరు నాటికి మూడు లక్షల దోమ తెరల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం.

– పీఎస్ఎస్ ప్రసాద్, జిల్లా మలేరియా అధికారి

అవగాహనే ప్రధాన ఆయుధం



వ్యాధి సోకినప్పుడు పరిస్థితి విషమించి ప్రాణాపాయం కలుగుతుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండే కుండీలు, ఉపయోగంలో లేని వస్తువులను నివాస ప్రాంతాల నుంచి తొలగించడం చేయాలి.

– కె.శివరంజని, వైద్యాధికారిణి, అచ్యుతాపురం పీహెచ్‌సీ



వ్యాధికారిణి క్యూలెక్స్ దోమ





సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి. చిత్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, కో-ఆర్డినేటర్లు

సార్వత్రిక విజయానికి

కాకినాడ నాంది కావాలి

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి
- కార్పొరేషన్ ఎన్నికలపై సమన్వయకర్తలతో సమీక్ష

కాకినాడ :

రానున్న సార్వత్రిక ఎన్నికల విజయానికి కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల విజయం నాంది కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎస్వీఎన్ గ్రాండ్ ఫంక్షన్ హాలులో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఉభయ గోదావరి, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణాజిల్లాల పార్టీ సమన్వయకర్తల సమావేశానికి వైఎస్సార్ సీపీజిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణ, తెలుగుదేశం ప్రభుత్వ అవినీతి అరాచక పాలన వంటి అంశాలు పార్టీని విజయం వైపు నడిపించగలవన్నారు. కాకినాడలో బీజేపీతో పొత్తు కొనసాగిస్తూ నంద్యాలలో మాత్రం ఆ పార్టీతో సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్న టీడీపీ వైఖరిని కూడా ఎండగట్టి ప్రజలకు తెలియజెప్పాలన్నారు. సర్వే నివేదికల ప్రకారం 30 స్థానాలకు పైగా వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంటుందని, పార్టీ శ్రేణులు, సమన్వయకర్తలు మరింత కష్టపడి పనిచేస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉండగలవన్నారు. ప్రతి గడపకు వెళ్లి నవరత్న పథకాలతోపాటు తెలుగుదేశం ప్రభుత్వ వంచనను ప్రజలకు తెలియచెప్పాలన్నారు. ఈ ఎన్నికల్లో సీట్ల పంపిణీలో అన్ని వర్గాలకు అవకాశం కల్పించాం కానీ బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వలేకపోయామని, దానికి కారణం ఎవరూ దరఖాస్తు చేసుకోకపోవడమే అన్నారు. మేం గెలిచాక వీరికి సముచిత స్థానం కల్పిస్తాం..అని అన్నారు.

సమావేశంలో మాజీ మంత్రులు ఎం.పార్థసారథి, కొప్పన మోహనరావు, ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, గిడ్డి ఈశ్వరి, విశ్వసరాయి కళావతి, బూడి ముత్యాల నాయుడు, కోన రఘుపతి, కంబాల జోగులు, పి.రాజన్నదొర, విశాఖ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, విజయనగరం జిల్లా పార్టీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు కారుమూరి నాగేశ్వరరావు, గొల్ల బాబూరావు, తానేటి వనిత, రౌతు సూర్యప్రకాశరావు, అల్లూరి కృష్ణంరాజు, పెండెం దొరబాబు, పాముల రాజేశ్వరిదేవి, పి.బాలరాజు, పాతపాటి సర్రాజు, మల్లా విజయప్రసాద్, తోట సుబ్బారావు నాయుడు, డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆకుల వీర్రాజు, గిరిజాల బాబు, వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, జెడ్పీ ప్రతిపక్ష నాయకుడు సాకా ప్రసన్నకుమార్, అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి వలవల బాబ్జి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు కొల్లి నిర్మలాకుమారి, సిరిపురపు శ్రీనివాసరావు, పెట్టా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు కర్రి పాపారాయుడు, మిండగుదిటి మోహన్, వట్టికూటి రాజశేఖర్, చెల్లుబోయిన శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కర్రి నారాయణరావు, బీసీసెల్ కార్యదర్శులు బొబ్బిలి గోవిందు, అల్లి రాజబాబు, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, వివిధ జిల్లాల కో–ఆర్డినేటర్లు పెనుమత్స సురేష్‌బాబు, కరణం ధర్మశ్రీ, ప్రగడ నాగేశ్వరరావు, బొడ్డేడ ప్రసాద్, కోలా గురువులు, అన్యంరెడ్డి అదీప్‌రాజు, బొడ్డేటి ప్రసాద్, దయ్యాల నవీన్ బాబు, గున్నం నాగబాబు, సలాది వెంకట్రావు, కౌలు శ్రీనివాసరావు, గున్నం నాగబాబు, రాష్ట్ర పార్టీ నాయకులు కొయ్య ప్రసాద్‌రెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, పక్కి దివాకర్, ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కోటగిరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.వేల కోట్ల అవినీతికి తెరతీసిన టీడీపీ : ధర్మాన

జిల్లా పరిశీలకుడు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక రూ.వేలకోట్ల అవినీతికి తెరతీసిందని విమర్శించారు. కమిషన్ల కోసం కక్కుర్తిపడి ఎత్తిపోతల పథకాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ఎన్నో గొప్పలు చెప్పినా స్మార్ట్‌సిటీ ముందుకు సాగడంలేదన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని మెజార్టీ స్థానాలు గెలుచుకుని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోగలమన్నారు.

భేతాళ మాంత్రికుడిలా చంద్రబాబు : చెవిరెడ్డి

కార్పొరేషన్ ఎన్నికల కోర్ కమిటీ సభ్యుడు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ మూడున్నరేళ్ళుగా ఎన్నో అరాచకాలు, దౌర్జన్యాలు, వేధింపులను ఎదుర్కొన్నారని, పార్టీ శ్రేణులు ఈ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి రానున్న సార్వత్రిక విజయానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. కుట్రలు, కుతంత్రాలతో భేతాళ మాంత్రికునిగా మారిన చంద్రబాబుకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు ఆలీబాబా 40 దొంగల్లా.... ఇప్పుడు చంద్రబాబు... 40 దొంగలు(మంత్రులు) త్వరలోనే ఇక్కడ ఎన్నికలపై విరుచుకుపడే పరిస్థితి ఉందన్నారు. వీరిని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలన్నారు.

ఇవి ప్రీ ఫైనల్స్ : పిల్లి సుభాష్ చంద్రబోస్

ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికలను ప్రీ ఫైనల్స్‌గా అభివర్ణించారు. పీఏసీ సభ్యులు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ అధికారపార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చేందుకు కూడా రూ.10 లక్షలు వసూలు చేసినట్టుగా ఆరోపణలు ఉన్నాయని, దీనిని బట్టి ఆ పార్టీ ఎంత దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్ మాట్లాడుతూ ఎక్కడ చూసినా ప్రజల్లో మంచి ఆదరణ కనిపిస్తోందని, కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించగలదని ధీమాగా చెప్పారు. సిటీ కో–ఆర్డినేటర్ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ కాకినాడ మేయర్‌పీఠాన్ని కైవసం చేసుకుని పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇస్తామన్నారు. మరో కో–ఆర్డినేటర్ ముత్తా శశిధర్ మాట్లాడుతూ గడచిన పాతికేళ్లలో కాకినాడ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన దాఖలాలు లేవని, ఇప్పుడు కూడా అదే ఒరవడి కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లాకు చెందిన రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కొండా రాజీవ్‌గాంధీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు అత్తిలి సీతారామస్వామి, శెట్టిబత్తుల రాజబాబు, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు రావు చిన్నారావు, జాన్ వెస్లీ, మిండగుదిటి మోహన్, విశాఖజిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్, ముమ్మిడివరం ఫ్లోర్ లీడర్ కాశి మునికుమారి, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి అల్లి రాజబాబు, మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూచనలిచ్చారు.

ఏం సాధించారో

ప్రజలకు సమాధానం చెప్పాలి

- ఆర్టీసీ విద్యుత్ ఛార్జీలు పెంచారు
- ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టారు
- ఓటు అడిగే హక్కు తెలుగుదేశానికి లేదు
- మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

కాకినాడ : అధికారంలోకి వచ్చాక గడచిన మూడేళ్లలో ప్రజల కోసం ఏం చేశారో సమాధానం చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ నేతలకు ఉందని వైఎస్సార్‌సీపీ జిల్లా పరిశీలకులు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. స్థానిక ఎస్వీఎన్ ఫంక్షన్ హాలులో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక మాయమాటలతో అడుగడుగునా ప్రజలను దగా చేసిందని విమర్శించారు. భూములు, ఆస్తుల విలువలు పెంచడం, మూడుసార్లు ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు పెంచడం ద్వారా ప్రజలపై పెనుభారాన్ని మోపిందన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఎక్కడా లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లోనే విద్యుత్ ఛార్జీలు పెరుగుతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో పౌరుల జీవన ప్రమాణాలు రోజురోజుకి దిగజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్‌సిటీకి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తోందని ఆర్భాటం చేసిన టీడీపీ నాయకులు వాస్తవ పరిస్థితిని ఎందుకు బయటకు చెప్పడం లేదని నిలదీశారు. పట్టుమని పది కోట్ల రూపాయల పనులు కూడా ఇక్కడ జరగలేదన్నారు. రూ.రెండువేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్రం నుంచి ఇవ్వాల్సిన వాటా సొమ్ము విడుదల చేయక కేంద్రం నిధులు రావడం లేదని పేర్కొన్నారు. ఇదంతా టీడీపీ వైఫల్యం కాదా అని నిలదీశారు. కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చే ముఖ్యమంత్రి వీటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. నిజాయితీ కలిగిన ఐవైఆర్ కృష్ణారావు వంటి అధికారిని సాగనంపడం, కాపులు, మత్స్యకారులు, ఎస్సీలు వంటి అనేక వర్గాలను నమ్మించి మోసం చేయడం వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జిల్లాపార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, పీఏసీ సభ్యులు పినిపే విశ్వరూప్, ఎమ్మెల్యేలు దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, కాకినాడ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ చలమలశెట్టి సునీల్, కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్లు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ముత్తా శశిధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన వేణు, తదితరులు ఉన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా పరిశీలకులు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు. చిత్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, పీఏసీ సభ్యులు పినిపే విశ్వరూప్ తదితరులు